
News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 04 | సంచిక :343 | ఖమ్మం | శుక్రవారం జనవరి 23, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# ఫోన్ ట్యాపింగ్ కేసులో.....
# కేటీఆర్‌కు సిట్ నోటీసులు

## ఉదయం 11 గంటలకు విచారణకు హాజరుకావాలని ఆదేశం

- ఫోన్ ట్యాపింగ్ కేసు... ఈసారి కేటీఆర్ కు సిట్ నోటీసులు
- జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణ
- రెండు రోజుల క్రితమే హరీశ్ రావును ప్రశ్నించిన అధికారులు

- మిగతా2లో

ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు:
## ఫామ్‌హౌస్‌లో కేసీఆర్‌తో కేటీఆర్, హరీష్ రావు భేటీ



# తెలంగాణ ప్రగతిలో భాగస్వాములమవుతాం

## ముఖ్యమంత్రితో ప్రపంచ ఆర్థిక వేదిక ప్రతినిధులు
## తెలంగాణ రైజింగ్-2047 విజన్‌కు మద్దతు
## ముగిసిన రాష్ట్ర బృందం దావోస్ పర్యటన


తెలంగాణ రైజింగ్-2047 విజన్‌లో తాము భాగస్వాములమవుతామంటూ ప్రపంచ ఆర్థిక వేదిక ప్రతినిధులు హామీ ఇచ్చారు. రాష్ట్ర ఆర్థిక వృద్ధి ప్రయాణంలో కలిసి వస్తామనే సంకేతాలిచ్చారు. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో గురువారం నిర్వహించిన తెలంగాణ పెవిలియన్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో... ఆ వేదిక మేనేజింగ్ డైరెక్టర్ జెరెమీ జర్గెన్స్, సీ4ఐఆర్ నెట్‌వర్క్ కోఆర్డినేషన్ హెడ్ మంజుజార్జ్ సమావేశమయ్యారు.

- మిగతా2లో




# ధాన్యం కొనుగోళ్లలో జాతీయ రికార్డు

- ఖరీఫ్‌లో 71.70 లక్షల టన్నులకు పైగా..
- రైతులకు మద్దతుధర, బోనస్ రూ. 18,444 కోట్ల చెల్లింపు
- రేషన్‌కార్డులపై ఇతర నిత్యావసరాలూ ఇస్తాం
- మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి



ధాన్యం కొనుగోళ్లలో తెలంగాణ సరికొత్త రికార్డు సృష్టించిందని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గత ఖరీఫ్‌లో 53.49 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలుచేస్తే, ప్రస్తుత సీజన్‌లో ఏకంగా 71.70 లక్షల టన్నులు దాటినట్లు వెల్లడించారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ ఒక పంటను ఈ స్థాయిలో కొనుగోలు చేయలేదన్నారు. మద్దతుధర, బోనస్ కలిపి రూ.18,444 కోట్లు చెల్లించామని.. 14.2 లక్షల మంది రైతులు ప్రయోజనం పొందారని వివరించారు. ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లు, లీగల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ మార్గదర్శకాల రూపకల్పనపై హైదరాబాద్‌లోని

- మిగతా2లో



లోయలో పడిన సైనిక వాహనం..

# 10 మంది సైనికుల మృతి

- జమ్ముకశ్మీర్ లోని దోడా జిల్లాలో ఘోర ప్రమాదం
- 200 అడుగుల లోతులోకి పడిపోయిన బుల్లెట్ ప్రూఫ్ వాహనం
- గాయపడిన సైనికులు మిలిటరీ ఆసుపత్రికి తరలింపు

- మిగతా2లో

## తెలంగాణ గ్రూప్-1 మెయిన్స్ కేసు..
# తీర్పును వాయిదా వేసిన హైకోర్టు

- తీర్పు కాపీ సిద్ధం కానందున వాయిదా వేసిన ధర్మాసనం
- తదుపరి విచారణ ఫిబ్రవరి 5కు వాయిదా
- ఇప్పటికే 562 మందికి నియామక పత్రాల జారీ
- నియామకాలు తుది తీర్పునకు లోబడే ఉంటాయని గతంలోనే స్పష్టీకరణ

- మిగతా2లో




# నైనీ టెండరు రద్దు.. సీఎస్ఆర్ సంగతి తేల్చండి

- 'సింగరేణి'పై విచారణకు సాంకేతిక కమిటీ నియామకం
- కేంద్ర బొగ్గుశాఖ ఉత్తర్వులు
- మూడు రోజుల్లోనే నివేదిక ఇవ్వాలని ఆదేశం
- ఉత్తర్వు చేరేలోగానే హైదరాబాద్ వచ్చిన కమిటీ సభ్యులు

సింగరేణి సంస్థ వ్యవహారాల్లో ఏం జరుగుతుందో తెలుసుకు నేందుకు కేంద్ర బొగ్గుశాఖ నడుం బిగించింది. ఒడిశాలోని నైనీ వద్ద బొగ్గు గని అభివృద్ధి, నిర్వహణ, ఆపరేటర్(ఎండీఓ) ఎంపిక కోసం 2025 నవంబరు 28న జారీ చేసిన టెండరు ప్రకటన రద్దుకు దారితీసిన పరిస్థితులతోపాటు కార్పొరేట్ సామాజిక బాధ్యత(సీఎస్ఆర్)

- మిగతా2లో




## పెట్టుబడుల సాధనలో దేశానికే ఆదర్శంగా తెలుగు రాష్ట్రాలు

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, ఏపీ విద్య, ఐటీశాఖ మంత్రి లోకేశ్

- మిగతా2లో

## మూడు ముక్కల్లో ముగిసిన గవర్నర్ ప్రసంగం

### కర్ణాటక అసెంబ్లీలో కలకలం
### గహ్లోత్ తీరుపై భగ్గుమన్న కాంగ్రెస్

కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ రాష్ట్ర విధానసభలో ప్రసంగాన్ని రెండు వరుసలే చదివి సభ నుంచి నిష్క్రమించడం దుమారం రేపింది. మంత్రివర్గం ఆమోదించిన ప్రసంగంలో కొన్ని

- మిగతా2లో



## ఝార్ఖండ్‌లో భారీ
# ఎన్‌కౌంటర్

- రూ.2.35 కోట్ల రివార్డున్న అనల్ దా సహా 16 మంది మావోయిస్టుల మృతి
- 149 కేసులున్న అన్మోల్ కూడా..
- మృతుల్లో ఐదుగురు మహిళలు..
- ఆపరేషన్‌లో పాల్గొన్న 1,500 మంది సీఆర్‌పీఎఫ్ కోబ్రా దళం

- మిగతా2లో



# ప్రపంచ రెండో రద్దీ నగరంగా బెంగళూరు

## టామ్‌టామ్ ట్రాఫిక్ సూచీలో వెల్లడి
## బెంగళూరులో వాహనాల రద్దీ

బెంగళూరు నగరం ప్రపంచ అత్యంత రద్దీ ప్రాంతాల్లో ఒకటిగా వార్తల్లోకెక్కింది. ఏటా ప్రపంచ మెట్రో నగరాల్లో ట్రాఫిక్‌ను సమీక్షించే నెదర్లాండ్స్‌కు చెందిన

- మిగతా2లో



# ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్‌కు సిట్ నోటీసులు

ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు గురువారం (జనవరి 22) సిట్ నోటీసులు జారీ చేసింది. 2026, జనవరి 23వ తేదీ ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. తెలంగాణ స్టేట్ పాలిటిక్స్‌లో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు పెంచింది. ఇటీవలే ఈ కేసులో బీఆర్ఎస్ అగ్రనేత హరీష్ రావును సిట్ విచారించిన విషయం తెలిసిందే. దాదాపు 7 గంటల పాటు హరీష్ రావుపై సిట్ ప్రశ్నల వర్షం కురిపించింది. హరీష్ రావును ఇంటరాగేట్ చేసిన రెండు రోజుల్లోనే విచారణకు రావాలంటూ కేటీఆర్‌కు సిట్ నోటీసులు పంపడం స్టేట్ పాలిటిక్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. మరీ కేటీఆర్ విచారణకు హాజరు అవుతారో లేదో చూడాలి. ఫోన్ ట్యాపింగ్ కేసులో సమగ్ర దర్యాప్తు జరిపేందుకు హైదరాబాద్ పోలీస్‌కమిషనర్ సజ్జనార్ నేతృత్వంలో ఇటీవల స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్(సిట్) ను ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. సజ్జనార్ పర్యవేక్షణలో 9 మంది సభ్యులను నియమించారు.సిద్దిపేట సీపీ ఎస్ఎమ్ విజయ్‌కుమాంా(ఐపీఎస్), రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా(ఐపీఎస్), మాదాపూర్ డీసీపీ రితిరాజ్(ఐపీఎస్), మహేశ్వరం డీసీపీ కె.నారాయణరెడ్డి(ఐపీఎస్), గ్రేహౌండ్స్ గ్రూప్ కమాండర్ ఎం. రవీందర్ రెడ్డి, రాజేంద్రనగర్ అడిషనల్ డీసీపీ కేఎస్ రావు, ఫోన్ ట్యాపింగ్ కేస్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్, జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరి, టీజీ న్యాబ్ డీఎస్పీ జీహెచ్ శ్రీధర్, హెచ్ఎంఆర్ఎల్ డీఎస్పీ నాగేందర్ రావును సభ్యులుగా నియమించారు. ఉన్నతస్థాయిలో ప్రొఫెషనల్ ఇన్వెస్టిగేషన్ చేసి పటిష్టమైన చార్జిషీట్ దాఖలు చేయాలని ఆదేశించారు.

**ఇప్పటికే సేకరించిన ఆధారాలతో..!**

ఫోన్‌ట్యాపింగ్‌పై పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైన తర్వాత సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి ఐదుగురు సభ్యులతో స్పెషల్ టీమ్‌ను ఏర్పాటు చేశారు. వెస్ట్‌జోన్ డీసీపీ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌గా జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరి కేసును దర్యాప్తు చేశారు. ఇటీవల డీజీపీ అధికారికంగా స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్)ను ఏర్పాటు చేశారు. కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణ, ఇతర నిందితుల వాంగ్మూలాలు, సేకరించిన సాంకేతిక ఆధారాలతో సజ్జనార్ సిట్ మరింత లోతుగా దర్యాప్తు చేస్తోంది. ఫోన్ ట్యాపింగ్ వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరనేది ఇప్పటికే స్పెషల్ టీమ్ ప్రాథమిక సమాచారం సేకరించింది. సిటీ టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు కన్‌ఫెషన్ స్టేట్‌మెంట్‌లో పలువురు కీలక నేతల పేర్లు పరోక్షంగా వెల్లడయ్యాయి.

**ఆ నలుగురు.. 10 నెలల రిమాండ్**

ఫోన్ ట్యాపింగ్‌లో కీలకంగా వ్యవహరించిన మాజీ పోలీస్ అధికారులు ప్రణీత్‌రావు, రాధాకిషన్ రావు, భుజంగరావు, తిరుపతన్నను ఇప్పటికే అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. 10 నెలలకు పైగా బెయిల్ రాకుండా కీలక ఆధారాలను కోర్టుకు అందించారు. దీంతో ఈ కేసులో ప్రధాన నిందితుడైన ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు అమెరికాలో తలదాచుకున్నాడు. ఆయనను భారత్‌కు రప్పించేందుకు రెడ్ కార్నర్ నోటీసుల ప్రక్రియ సహా అమెరికా నుంచి డిపోర్ట్ చేయించేందుకు పోలీసులు విశ్వప్రయత్నాలు చేశారు. అరెస్ట్ నుంచి తప్పించుకున్న ప్రభాకర్ రావును చివరకు వారం రోజుల పాటు కస్టోడియల్ ఎంక్వైరీ చేశారు. దీంతో పాటు గత ప్రభుత్వ హయాంలో ట్యాపింగ్ ద్వారా నష్టపోయిన బాధితులు, అధికారులు కాల్ డేటా సహా వాట్సాప్, సోషల్‌మీడియా డేటాను పోలీసులు ఇప్పటికే సేకరించారు. వీటి ఆధారంగా సిట్ దర్యాప్తును ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా ఇటీవల పలువురికి నోటీసులు ఇచ్చి విచారించింది. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, చిరుమర్తి లింగయ్య, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ యాదవ్, అతడి తండ్రి, హరీష్ రావును సిట్ విచారించింది. ఈ క్రమంలో బీఆర్ఎస్ అగ్రనేత కేటీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడంతో ఈ కేసులో నెక్ట్స్ ఏం జరగబోతుందనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

# తెలంగాణ ప్రగతిలో భాగస్వాములమవుతాం

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్' లక్ష్యాలతోపాటు వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ఫాలో అప్ సదస్సు నిర్వహించే ప్రతిపాదనలపై చర్చించారు. దావోస్ సదస్సులో జరిగే చర్చలు, తీసుకున్న నిర్ణయాల పురోగతిని సమీక్షించుకునేందుకు ప్రతి ఏడాది జులైలో హైదరాబాద్‌లో ఫాలో అప్ సమావేశం నిర్వహిస్తే ఉపయోగపడుతుందని సీఎం తెలిపారు. హైదరాబాద్‌లో ప్రతిభావంతమైన మానవ వనరులున్నాయన్నారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. స్కిల్ డెవలప్‌మెంట్‌కు, క్రీడలకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందన్నారు. ముఖ్యమంత్రి ప్రతిపాదనకు వరల్డ్ ఎకనమిక్ ఫోరం బృందం సానుకూలంగా స్పందించింది. సమీప భవిష్యత్తులో నిర్ణయం తీసుకుంటామని మేనేజింగ్ డైరెక్టర్ జెరెమీ జర్గెన్స్ తెలిపారు. చైనాలో ప్రతి ఏడాది 'సమ్మర్ దావోస్' జరుగుతోందని, సౌదీ అరేబియా కూడా ఆసక్తి ప్రదర్శిస్తోందని వెల్లడించారు. ఈ సమావేశంలో తెలంగాణ రైజింగ్-2047 విజన్, మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్‌మ్యాప్‌ను సీఎం వివరించారు. తెలంగాణ విజన్‌లోని విభిన్న కోణాలు పరస్పర సహకారానికి అవకాశం కల్పించేలా ఉన్నాయని జెరెమీ జర్గెన్స్ ప్రశంసించారు. హైదరాబాద్‌లో జరిగిన బయోఏషియా 2024లో ప్రారంభించిన సీ4ఐఆర్ (సెంటర్ ఫర్ ది ఫోర్త్ ఇండస్ట్రియల్ రివల్యూషన్) పురోగతిపై ఈ సమావేశంలో చర్చకు వచ్చింది. ఆరోగ్యం, లైఫ్ సైన్సెస్ రంగాలకు సంబంధించి వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ భారత్‌లో ప్రారంభించిన తొలి థీమాటిక్ సెంటర్ ఇదేనని గుర్తుచేశారు. పరిశ్రమల అభివృద్ధి ప్రణాళికలో ఉత్తమ పద్ధతులపై సీ4ఐఆర్ చేస్తున్న పరిశోధనల సమాచారాన్ని తెలంగాణ ప్రభుత్వంతో పంచుకుంటామని జెరెమీ జర్గెన్స్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న క్యూర్, ప్యూర్, రేర్ ఆర్థిక అభివృద్ధి వ్యూహంతోపాటు భారత్ ఫ్యూచర్ సిటీ ఏర్పాటును వివరించారు. ఇది నెట్-జీరో గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీ ప్రాజెక్టుగా.. దేశంలో సుస్థిర అభివృద్ధికి రోల్ మోడల్ సిటీగా నిలుస్తుందన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... ఏరోస్పేస్, డిఫెన్స్, బయో-డిజైన్, సాఫ్ట్‌వేర్, ఫార్మా రంగాల్లో హైదరాబాద్‌కు ఉన్న అనుకూలతలను వివరించారు. ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక ఇంధనంపై తమ ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు.

**అమెరికాకు సీఎం రేవంత్‌రెడ్డి**

తెలంగాణ రైజింగ్ ప్రతినిధుల బృందం దావోస్ పర్యటన విజయవంతంగా ముగిసింది. హైదరాబాద్‌లో డిసెంబరులో జరిగిన గ్లోబల్ సమిట్‌లో రాష్ట్ర ప్రభుత్వం రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించింది. మూడు రోజుల ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులోనూ తెలంగాణ ఆశించిన లక్ష్యాన్ని అందుకుంది. ఈ సదస్సులో పెట్టుబడులకు మించి... 'తెలంగాణ రైజింగ్-2047 విజన్' లక్ష్యాలను ప్రపంచానికి చాటి చెప్పాలనే ప్రభుత్వ సంకల్పం నెరవేరింది. మూడు రోజులపాటు జరిగిన ఈ పర్యటనలో ప్రతినిధుల బృందం... జీసీసీలు, డేటా సెంటర్లు, క్లీన్ ఎనర్జీ, ఏఐ, తయారీ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించింది. పలు అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. సీఎం రేవంత్‌రెడ్డి వరల్డ్ ఎకనమిక్ ఫోరం నిర్వహించిన రెండు కీలక సెషన్లలో పాల్గొని... చేసిన ప్రసంగానికి, హైదరాబాద్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫాలో అప్ ఫోరమ్ నిర్వహించాలనే ప్రతిపాదనకు సానుకూల స్పందన లభించింది. మూడు రోజుల్లో ప్రపంచ స్థాయి ప్రముఖ కంపెనీలు, పారిశ్రామిక దిగ్గజాలతో 12 ముఖాముఖి సమావేశాల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు.

# ఝార్ఖండ్‌లో భారీ ఎన్‌కౌంటర్

మావోయిస్టులకు గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ఝార్ఖండ్‌లో గురువారం జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో 16 మంది మరణించారు. ఇందులో రూ.2.35 కోట్ల రివార్డున్న అత్యంత కీలక అగ్ర నేత, కేంద్ర కమిటీ సభ్యుడు అనల్ దా ఉన్నారు. బిహార్-ఝార్ఖండ్ స్పెషల్ ఏరియా కమిటీ సభ్యుడు అన్మోల్ అలియాస్ సుశాంత్ మృతుల్లో ఉన్నారు. 149 కేసుల్లో అతడు నిందితుడు. అతడిపై రూ.95 లక్షల రివార్డు ఉంది. మృతుల్లో ఐదుగురు మహిళలున్నారు. పశ్చిమ సింహభూమ్ జిల్లాలోని సారండా అటవీ ప్రాంతంలో ఉన్న కిరిబురు పోలీస్ స్టేషన్ పరిధిలోని కుంబీవద్ద ఈ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఈ ఆపరేషన్‌లో 1,500 మంది సభ్యుల సీఆర్‌పీఎఫ్ కోబ్రా దళం పాల్గొంది. 'పశ్చిమ సింహభూమ్ జిల్లాలో గురువారం సీఆర్‌పీఎఫ్, ఝార్ఖండ్ పోలీసులు సంయుక్త ఆపరేషన్ నిర్వహించారు. భారీ విజయం సాధించారు. మావోయిస్టుల కేంద్ర కమిటీ సభ్యుడు అనల్ దా సహా 16 మంది మృతి చెందారు' అని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఎక్స్‌లో ప్రకటించారు.

చనిపోయిన మావోయిస్టుల్లో ప్రాంతీయ కమిటీ సభ్యుడు అమిత్ ముండా (రూ.62 లక్షల రివార్డు, 96 కేసుల్లో నిందితుడు), సబ్ జోనల్ కమిటీ సభ్యుడు పింటూ లోహార్ (రూ.5 లక్షల రివార్డు, 47 కేసుల్లో నిందితుడు), లాల్జిత్ ఎలియాస్ లాలు (రూ.5 లక్షల రివార్డు), ఏరియా కమిటీ సభ్యులు రాజేశ్ ముండా, బుల్‌బుల్ ఆల్దా, బబిత, పూర్ణిమ ఉన్నారు. '16 మంది మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నాం. అందులో అగ్ర నేత పతీరామ్ మాఝీ ఎలియాస్ అనల్ దా ఉన్నారు. మిగిలిన వారిలో 11 మందిని గుర్తించాం. భారీ ఎత్తున ఆయుధాలను, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నాం. ఉదయం 6 గంటలకు ఎన్‌కౌంటర్ జరిగింది. ఇంకా రాష్ట్రంలో 60 నుంచి 65 మంది వరకూ

మావోయిస్టులు ఉన్నారు' అని పోలీసు అధికారి ఒకరు తెలిపారు. గిరిడీహ్ జిల్లాలోని పీర్‌టాండ్‌కు చెందిన అనల్ దా.. 1987 నుంచి మావోయిస్టు ఉద్యమంలో కొనసాగుతున్నాడు. అతడిపై ఝార్ఖండ్ రూ.కోటి, ఒడిశా రూ.1.2 కోట్లు, ఎన్ఐఏ రూ.15 లక్షల రివార్డు ప్రకటించాయి. భద్రతా దళాలపై దాడులు చేసిన కేసులు అనల్‌పై ఉన్నాయి. 2001 నుంచి 2025 మధ్య ఝార్ఖండ్‌లో 11,000 మంది మావోయిస్టులను పోలీసులు అరెస్టు చేశారు. 250 మందిని హతమార్చారు. మరో 350 మంది లొంగిపోయారు.

# మూడు ముక్కల్లో ముగిసిన గవర్నర్ ప్రసంగం

మొదటి పేజీ తరువాయి

అభ్యంతరకర అంశాలున్నాయని, వాటిని తొలగించాలని గవర్నర్ సూచించినా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఆయన అర్ధాంతరంగా వెళ్లిపోయారు. కొత్త ఏడాదిలో తొలి విధానసభ సమావేశాల ప్రారంభ సందర్భంగా ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించేందుకు గవర్నర్ గురువారం అసెంబ్లీకి వచ్చారు. 'సభ్యులందరికీ స్వాగతం. మరోసారి అసెంబ్లీలో ప్రసంగించే అవకాశం దక్కినందుకు సంతోషంగా ఉంది. మా ప్రభుత్వం ఆర్థిక, సామాజిక, భౌతిక ప్రగతిని ద్విగుణీకృతం చేసే దిశగా కట్టుబడి ఉంది. జైహింద్, జై కర్ణాటక' అని మూడు వాక్యాల్లో ముగించి బయటకు నడిచారు. అధికారపక్ష సభ్యులు గవర్నర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అడ్డుకునే ప్రయత్నం చేశారు. మంత్రివర్గం ఆమోదించిన ప్రసంగాన్ని చదవకుండా వదిలేసి గవర్నర్ సభను అగౌరవపరిచారని, రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘించారని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ధ్వజమెత్తారు. రాజ్యాంగంలోని 176, 163 ఆర్టికల్స్ ప్రకారం ఏటా మంత్రివర్గం తయారు చేసిన ప్రసంగాన్ని గవర్నర్ చదివి తీరాల్సిందేనన్నారు. రాజ్యాంగం ప్రజలకు కల్పించిన ఉపాధి హక్కుకు భంగం కలిగించేలా కేంద్రం అమలు చేసిన 'వీబీ జీ రామ్ జీ' పథకాన్ని రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తీర్మానించిందని చెప్పారు. గవర్నర్ చర్యలను సుప్రీంకోర్టులో సవాలు చేసేందుకు న్యాయ నిపుణులతో చర్చిస్తున్నట్లు సీఎం వెల్లడించారు. అభ్యంతరకర అంశాలున్నాయి.. తొలగించాలన్న గవర్నర్‌మంత్రివర్గం ఆమోదించిన ప్రసంగంలో 'రాష్ట్ర ఆర్థిక దుస్థితికి కేంద్రమే కారణం. వీబీ జీ రామ్ జీతో గ్రామీణ ప్రజల పరిస్థితి దయనీయంగా మారుతోంది. సమైక్య వ్యవస్థను కేంద్రం దెబ్బతీస్తోంది' అనే అంశాలున్నాయి. వీటిని తొలగించాలని గవర్నర్ బుధవారమే సూచించారు. శాసనసభ వ్యవహారాల మంత్రి నేతృత్వంలోని బృందం కలిసి వివరణ ఇచ్చేందుకు ప్రయత్నించినా ఆయన అంగీకరించలేదు. తాను సూచించిన అంశాలను సవరించని కారణంగా ప్రసంగాన్ని పూర్తిగా చదవకుండానే సభ నుంచి వెళ్లిపోయారు. గవర్నర్ ప్రసంగాన్ని ఆమోదిస్తున్నట్లు స్పీకర్ యూటీ ఖాదర్ రూలింగ్ ఇచ్చారు. తమిళనాడు, కేరళ గవర్నర్లూ ఇదే రీతిలో రాష్ట్ర ప్రభుత్వంపై కినుక ప్రదర్శించడం తెలిసిందే.

# నైనీ టెండరు రద్దు.. సీఎస్ఆర్ సంగతి తేల్చండి

మొదటి పేజీ తరువాయి

కింద నిధుల వినియోగం జరిగిన తీరుపై విచారణకు ఇద్దరు ఉన్నతాధికారులతో కూడిన సాంకేతిక కమిటీని ఏర్పాటు చేసింది. కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్‌రెడ్డి ఆదేశంతోనే కమిటీని ఏర్పాటు చేసినట్లు తన ఉత్తర్వుల్లో తెలిపింది. సంబంధిత ప్రతులు గురువారం సింగరేణి సంస్థకు అందగా... మధ్యాహ్నానికల్లా కమిటీ సభ్యులు దిల్లీ నుంచి వచ్చి విచారణ ప్రారంభించడం గమనార్హం. విచారణ నివేదికను మూడు రోజుల్లోగా సమర్పించాలని కేంద్ర బొగ్గుశాఖ ఆదేశించడంతో ఆగమేఘాలపై హైదరాబాద్‌లోని రెడ్‌హిల్స్‌లో ఉన్న సింగరేణి కార్యాలయానికి చేరుకున్నట్లు తెలుస్తోంది. కేంద్ర బొగ్గుశాఖలో డిప్యూటీ డైరెక్టర్ జనరల్(డీడీజీ)గా పనిచేస్తున్న చేతన్ శుక్లా, సాంకేతిక విభాగం డైరెక్టర్‌గా పనిచేస్తున్న మారపల్లి వెంకటేశ్వర్లును విచారణ కమిటీ సభ్యులుగా నియమించింది.

**పత్రాలన్నీ బయటపెట్టండి...**

నైనీతోపాటు సీఎస్ఆర్ నిధుల మంజూరు, వినియోగానికి సంబంధించిన అన్ని అధికారిక పత్రాలను వెంటనే తమ ముందు పెట్టాలని సింగరేణి అధికారులను కమిటీ సభ్యులు... కోరారు. వాస్తవానికి సింగరేణి ప్రధాన కార్యాలయం భద్రాద్రి జిల్లా కొత్తగూడెంలో ఉంది. కీలక విధానాలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడానికి పాలకమండలి సమావేశాలను హైదరాబాద్ కార్యాలయంలో నిర్వహిస్తుంటారు. అందుకే... కమిటీ అడిగిన పత్రాలను, గతంలో నైనీ, సీఎస్ఆర్‌కు సంబంధించి జారీ చేసిన ఉత్తర్వుల ప్రతులను కొత్తగూడెంతోపాటు, ఇతర ప్రాంతాల్లోని సింగరేణి కార్యాలయాల నుంచి ఆగమేఘాలపై తెప్పిస్తున్నారు. గతంలో ఎమ్మెల్యేలు, మంత్రులు, రాజకీయ నాయకుల సిఫార్సులతో సింగరేణి నుంచి సీఎస్ఆర్ నిధులను మంజూరు చేశారనే ఆరోపణలు వచ్చాయి.

**'గని సందర్శన' నిబంధనపై...**

ఇటీవల ఒడిశాలో భాజపా అధికారంలోకి వచ్చాక నైనీలో బొగ్గు తవ్వకాలపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో నైనీకి ఎండీఓ ఎంపిక టెండర్ ప్రక్రియను ఎందుకు రద్దు చేయాల్సి వచ్చిందో తెలుసుకోవడానికి సాంకేతిక కమిటీని హైదరాబాద్‌కు బొగ్గుశాఖ పంపింది. టెండర్ దాఖలుకు గని సందర్శన(విజిట్) సర్టిఫికెట్ ఎందుకు ఇవ్వడం లేదని సింగరేణి అధికారులను కమిటీ ప్రశ్నించినట్లు సమాచారం. ఈ సర్టిఫికెట్ ఇచ్చే అధికారం గని ప్రాంతంలో పనిచేస్తున్న జనరల్ మేనేజర్(జీఎం)కు ఉందని ప్రధాన కార్యాలయంలోని ఉన్నతాధికారులు కమిటీకి చెప్పినట్లు సమాచారం. దీంతో జీఎం వివరణను కూడా కమిటీ సభ్యులు అడిగినట్లు తెలుస్తోంది. ఈ సర్టిఫికెట్ జారీ చేయకుండా కొందరికి లబ్ధి చేకూర్చడానికి ప్రయత్నిస్తున్నారనే ఆరోపణలు వచ్చినందునే... దేశవ్యాప్తంగా కోల్ ఇండియా, మహానది కోల్‌ఫీల్డ్స్ వంటి అన్ని బొగ్గు కంపెనీల్లో ఇలాంటి నిబంధన ఉందా అనే వివరాలను కమిటీ సేకరిస్తోంది.

# లోయలో పడిన సైనిక వాహనం.. 10 మంది సైనికుల మృతి

భదేర్వా: జమ్మూ కశ్మీర్‌లోని డోడా జిల్లా ఖానీ టాప్‌వద్ద గురువారం సైనికులతో వెళ్తున్న వాహనం బోల్తాపడింది. ఈ దుర్ఘటనలో 10 మంది సైనికులు మరణించారు. మరో 11 మంది గాయపడ్డారు. గాయపడిన సైనికులకు ఉధంపూర్ మిలిటరీ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఉగ్రవాద నిరోధక కార్యకలాపాల బృందం భదేర్వా-చంబా అంతర్రాష్ట్ర రహదారిపై వెళ్తుండగా 9,000 అడుగుల ఎత్తునున్న ఖానీ టాప్‌వద్ద 200 అడుగుల లోతునున్న లోయలో పడిపోయింది. ప్రమాద సమాచారం అందుకున్న సైనిక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు తెలిపారు. ప్రమాద సమయంలో వాహనంలో 21 మంది సైనికులున్నారు.

# ప్రపంచ రెండో రద్దీ నగరంగా బెంగళూరు

మొదటి పేజీ తరువాయి

లొకేషన్ టెక్నాలజీ సంస్థ 'టామ్‌టామ్ ఇండెక్స్- 2025' ఈ ఏడాది వివరాలను వెల్లడించింది. ఈ సూచీలో ప్రపంచంలోనే అత్యంత ట్రాఫిక్ రద్దీ ఉండే నగరాల్లో మెక్సికో తొలి స్థానంలో ఉండగా, బెంగళూరు రెండో స్థానంలో నిలిచింది. పుణె 5వ స్థానంలో, ముంబయి 18, దిల్లీ 23, కోల్‌కతా 29, జైపుర్ 30, చెన్నై 32, హైదరాబాద్ 47వ స్థానంలో నిలిచాయి. 2024లో మూడో స్థానంలో ఉన్న బెంగళూరు.. ఏడాదిలోనే రెండో స్థానానికి వచ్చేయడం ఇక్కడ పెరుగుతున్న ట్రాఫిక్ తీవ్రతకు నిదర్శనం. టామ్‌టామ్ సూచీ ప్రకారం బెంగళూరు అత్యంత నెమ్మదిగా రాకపోకలు సాగే ఆసియా నగరాల్లో ఒకటి. ఇక్కడ రద్దీ సమయంలో గంటకు ప్రయాణించే దూరం 16.6 కి.మీ.లకు మించడం లేదు. ఉదయం ఈ దూరం గంటకు 14.6 కి.మీ. పడిపోగా సాయంత్రానికి కేవలం 13.2 కి.మీ. మాత్రమే ప్రయాణించే వీలుంది. భారత మెట్రో నగరాల సగటు ప్రయాణ వేగం గంటకు 21.9 కి.మీ. కావడం గమనార్హం.

## ధాన్యం కొనుగోళ్లలో జాతీయ రికార్డు

మొదటి పేజీ తరువాయి

ఐఏఎస్ అధికారుల అసోసియేషన్ క్లబ్‌లో పౌరసరఫరాలశాఖ, పౌరసరఫరాల సంస్థ అధికారులతో గురువారం సమీక్షించారు. తొలుత కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. పౌరసరఫరాలశాఖ, నీటిపారుదల శాఖల సమన్వయంతోపాటు తెలంగాణ రైతాంగానికి ఈ రికార్డులో భాగస్వామ్యం ఉందన్నారు. డీలర్లు ఎవరైనా రేషన్ బియ్యాన్ని దారిమళ్లిస్తే వెంటనే వారి డీలర్‌షిప్‌ను రద్దుచేయాలని అధికారుల్ని ఆదేశించారు. "గత ప్రభుత్వ హయాంలో దొడ్డు బియ్యం భారీగా దుర్వినియోగమైంది. బీరు ఫ్యాక్టరీలకు, రీసైక్లింగ్‌కు వెళ్లేది. ఆనాటి అక్రమాల్ని అరికట్టడానికి మేం సన్నబియ్యం పథకాన్ని ప్రవేశపెట్టాం. రాష్ట్రంలో 85% (3.71 కోట్ల) మందికి.. ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున ఉచిత సన్నబియ్యంతో కడుపునిండా అన్నం పెడుతున్న ఘనత తెలంగాణదే. సన్నబియ్యంతోపాటు ఇతర నిత్యావసర వస్తువుల్ని కూడా రేషన్‌కార్డుదారులకు అందిస్తాం. రాష్ట్ర ఆర్థికపరిస్థితి మెరుగుపడ్డాక అమల్లోకి తెస్తాం. బకాయిలున్న మిల్లర్లకు ధాన్యం కేటాయింపులు ఉండవు. రాజకీయ ఒత్తిడి వస్తే నేను చూసుకుంటా. ఎవరేం చెప్పినా వారికి అధికారులు ధాన్యం కేటాయించొద్దు. గత భారాస ప్రభుత్వ హయాంలో ధాన్యం కేటాయింపుల విధానం లోపభూయిష్టంగా ఉండటంతో మిల్లర్లు భారీగా అక్రమాలకు పాల్పడ్డారు" అని మంత్రి విమర్శించారు. ఈ సందర్భంగా లీగల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ మార్గదర్శకాల పుస్తకాన్ని ఆవిష్కరించారు. రికార్డుస్థాయి ధాన్యం కొనుగోళ్ల నేపథ్యంలో అధికారులు, ఉద్యోగుల్ని అభినందించారు.

**విదేశాలకు ధాన్యం ఎగుమతులు..**

"రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తి భారీగా పెరుగుతోంది. గత ఖరీఫ్‌తో పోలిస్తే ఈసారి అదనంగా 3.95 లక్షల మంది రైతులు లబ్ధి పొందారు. ధాన్యాన్ని ఇతర రాష్ట్రాలు, విదేశాలకూ ఎగుమతి చేస్తాం. రైతులు కూడా అధిక డిమాండ్ ఉన్న ధాన్యం రకాల్ని సాగుచేయాలి" అని మంత్రి ఉత్తమ్ సూచించారు. గోదాముల కొరత తీర్చేందుకు స్టెయిన్‌లెస్ స్టీల్‌తో కొత్త గోదాముల్ని ఏర్పాటుచేస్తామని వెల్లడించారు. ధాన్యాన్ని విదేశాలకు ఎగుమతి చేసే మిల్లర్లను ప్రోత్సహించడానికి కొత్త పాలసీ తెస్తామన్నారు. అంతకుముందు స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ ధాన్యం ఉత్పత్తి, నిల్వ, బియ్యం పంపిణీ పర్యవేక్షణకు వార్‌రూం ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## తెలంగాణ గ్రూప్-1 మెయిన్స్ కేసు.. తీర్పును వాయిదా వేసిన హైకోర్టు

తెలంగాణ గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల కేసులో ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ కేసుకు ఖసంబంధించిన తీర్పును హైకోర్టు మరోసారి వాయిదా వేసింది. ఈరోజు విచారణ చేపట్టిన డివిజన్ బెంచ్, తీర్పు కాపీ ఇంకా సిద్ధం కాలేదని న్యాయవాదులకు తెలియజేసింది. ఈ నేపథ్యంలో తదుపరి విచారణను ఫిబ్రవరి 5వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.గతంలో సింగిల్ బెంచ్ గ్రూప్-1 ఫలితాలను రద్దు చేసి, తిరిగి మూల్యాంకనం చేయాలని ఆదేశించింది. అయితే, ఆ తీర్పుపై డివిజన్ బెంచ్ స్టే విధించి, నియామకాలు తుది తీర్పునకు లోబడే ఉండాలని స్పష్టం చేసింది. కాగా, ఈ కేసులో ఇప్పటికే ప్రభుత్వం 562 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసింది. దీంతో తుది తీర్పు ఎలా ఉండబోతుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## పెట్టుబడుల సాధనలో దేశానికే ఆదర్శంగా తెలుగు రాష్ట్రాలు

పెట్టుబడుల సాధనలో తెలుగు రాష్ట్రాలు దేశానికే ఆదర్శంగా నిలవనున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేశ్ అభిప్రాయపడ్డారు. పరస్పర సహకారంతోనే తెలుగు రాష్ట్రాల అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. దావోస్ పర్యటనలో భాగంగా గురువారం సీఎం రేవంత్‌రెడ్డిని లోకేశ్ కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఏపీ విద్యాశాఖలో చేపట్టిన సంస్కరణలు, ఐటీ ప్రగతిని వివరించారు. ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కోసం తీసుకుంటున్న చర్యలు, ఫలితాలపై ఈ సందర్భంగా వారు చర్చించారు. తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలును రేవంత్‌రెడ్డి వివరించారు. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా టాటా సంస్థ సహకారంతో ఐటీఐలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశామని.. స్కిల్ క్యాంపస్‌లుగా తీర్చిదిద్దామని రేవంత్‌రెడ్డి చెప్పారు. ఐటీఐలను సందర్శించాలని కోరారు. సమ్మక్క, సారలమ్మ వనదేవతలను దర్శించుకోవాలని లోకేశ్‌ను ఆహ్వానించారు. ములుగు

జిల్లా మేడారంలో వనదేవతల సన్నిధి సమ్మక్క సారలమ్మ దేవస్థాన ఆధునికీకరణ పనులను రూ.వందల కోట్లతో చేపట్టామని వివరించారు. దశాబ్దాలుగా ఏ ప్రభుత్వం చొరవ చూపలేదని.. తమ ప్రభుత్వ హయాంలోనే రహదారులు, మౌలిక సౌకర్యాలు కల్పించామన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన గ్రామ సర్పంచ్

- బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్



సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ శైక్ అజీజ్: ఆత్మకూరు గ్రామానికి చెందిన శ్యామల సాలమ్మ (70) నిన్న గుండెపోటుతో మృతి చెందారు ఈరోజు మృతురాలి పార్థవదేహానికి గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్
పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, బీసు చందర్ గౌడ్, 9వ వార్డ్ మెంబర్ తవిటి శైలజ రాజు,6వ వార్డు మెంబర్ లోడి సోములు, సీనియర్ నాయకులు లోడి శ్రీను, మాజీ వార్డు మెంబర్ వరికుప్పల శేఖర్,లోడి కనకయ్య, పెంటయ్య, కోరే కనకయ్య,పరుశురాం బీసు శ్రీహరి, నరహరి, బొడిగె రవి, విష్ణు తవిటి రాజు, కొండపల్లి సాంబ ఏనుగు అరుణ్ రెడ్డి లోడి అంజయ్య, బసవాడ కొమురయ్య, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు...

- మైనర్లు వాహనం నడిపి పట్టుబడితే కఠిన చర్యలు...
- భద్రాచలం సిఐ నాగరాజు...




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, (సాయి కౌశిక్),జనవరి 22, యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని, మత్తుకు బానిసై జ్ఞానాన్ని వృధా చేసుకోకుండా ప్రయోజకులై తమ కుటుంబం, సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని భద్రాచలం సీఐ నాగరాజు అన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు బుధవారం భద్రాచలం పట్టణంలోని జగదీష్ కాలనీలో ఎరివ్ అలైవ్ 2026 క్యాంపెయిన్ లో భాగంగా గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలన, రోడ్డు భద్రత నియమాల పై అవగాహన కల్పించారు. ముందుగా కళాకారులు ప్రదర్శించిన వివిధ కళాఖండాలు చూపరులను మంత్రముగ్ధులను చేశాయి. చివరగా సిఐ మాట్లాడుతూ... యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని, తల్లిదండ్రులు తమ పిల్లలపై బాధ్యతతో ఉండాలని, తల్లిదండ్రుల మాట వినకుండా మత్తుకు బానిస అయిన వారి వివరాలు చెబితే స్వయంగా పోలీస్ శాఖ తరపున రీహబిలిటేషన్ సెంటర్ పంపుతామని తెలిపారు. గంజాయి విక్రయిస్తున్నట్లు, లేదా సేవిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీస్ శాఖకు సమాచారం అందించాలని కోరారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు తప్పకుండా పాటించాలని, మైనర్లు వాహనం నడిపి పట్టుబడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమని, మద్యం సేవించి వాహనం నడిపితే ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురై మీ కుటుంబం రోడ్డున పడడమే కాకుండా, ఎదురుంగ వచ్చే వాహన దారుడికి కూడా గాయాలై ఇరు కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై శ్యాం ప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి, 19వ వార్డు మెంబర్ తుర్రం మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు అడబాల వెంకటేశ్వరరావు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

వీటీజీసెట్ 2026 అప్లికేషన్ గడువు పొడిగింపు




సి.కే న్యూస్ ప్రతినిధి నరసింహ ఏన్కూరు జనవరి 22 2026:రాష్ట్రంలోని అన్ని గురుకుల పాఠశాలల్లో ఐదో తరగతిలో ప్రవేశం పొందేందుకు నిర్వహించనున్న వీటీజీ సెట్ 2026 ప్రవేశ పరీక్షకు సంబంధించి అప్లికేషన్ గడువును పొడిగించినట్లు ఏన్కూరు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వేము రాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు అర్హులని పేర్కొన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ నెల 25వ తేదీ లోగా తప్పనిసరిగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే అప్లికేషన్ నమోదు చేసుకున్న అభ్యర్థులు తమ దరఖాస్తుల్లో ఉన్న పొరపాట్లను సవరించుకునేందుకు కూడా ఈ నెల 25వ తేదీనే చివరి గడువుగా నిర్ణయించినట్లు తెలిపారు.గురుకుల విద్యాలయాల్లో నాణ్యమైన విద్య, వసతి, భోజనం, శిక్షణ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉండటంతో విద్యార్థులకు ఇది మంచి అవకాశమని ప్రిన్సిపాల్ తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.
ప్రవేశ పరీక్షకు సంబంధించిన పూర్తి వివరాలు, అర్హతలు, దరఖాస్తు విధానం తదితర సమాచారం అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉందని, సందేహాల నివృత్తి కోసం సమీప గురుకుల పాఠశాలలను సంప్రదించవచ్చని ప్రిన్సిపాల్ వేము రాజు సూచించారు.

## మార్కోడు ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జనవరి 22, మార్కోడు గ్రామంలోని ఆశ్రమ పాఠశాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం, తరగతి గదులు, హాస్టల్ గదులు, మరుగుదొడ్లు, డైనింగ్ హాల్ తదితర మౌలిక వసతులను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. మరుగుదొడ్ల పరిశీలన సమయంలో నీటి సరఫరా సక్రమంగా లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్, తక్షణమే చర్యలు తీసుకొని నిరంతర నీటి సరఫరా కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో పాఠశాల భవనంలో లికేజీ సమస్య ఉన్నట్లు ఉపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా, అవసరమైన మరమ్మత్తులను వెంటనే చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.
డైనింగ్ హాల్‌ను పరిశీలించిన కలెక్టర్, స్టాక్ రిజిస్టర్లు, వంట నిర్వహణ విధానాన్ని తనిఖీ చేశారు. పిల్లలకు శుభ్రమైన, పోషకాహారంతో కూడిన రుచికరమైన భోజనం తప్పనిసరిగా అందించాలని, వంట సిబ్బంది పరిశుభ్రత నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థికి వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ విషయంలో ఎలాంటి లోటుపాట్లు తలెత్తినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాఠశాల లో కిచెన్ షెడ్ నిర్మాణానికి అవసరమైన నివేదికలను వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. వంటకట్టెల పై ఆధారపడుతున్న పరిస్థితిని గమనించిన కలెక్టర్, గ్యాస్ సరఫరా ఏర్పాట్లకు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.
అనంతరం మూడవ, ఆరవ, ఎనిమిదవ తరగతుల గదులను కలెక్టర్ పరిశీలించి విద్యార్థులతో మమేకమయ్యారు. విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. విద్యను అభ్యసించడంలో శ్రద్ధ చూపాలని, జీవిత లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకొని సమయాన్ని వృథా చేయకుండా చదువుపై పూర్తి దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థుల చదవడం, రాయడం నైపుణ్యాలను పరిశీలిస్తూ బోర్డుపై రాయించి, పుస్తకాలు చదివించి వారి అభ్యాస స్థాయిని పరీక్షించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు సురక్షిత వాతావరణంతో పాటు మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన విద్య, పోషకాహారం తప్పనిసరిగా అందాలని తెలిపారు. పాఠశాలల నిర్వహణలో ఎక్కడా నిర్లక్ష్యం వహించరాదని, చిన్న లోపం కూడా విద్యార్థుల ఆరోగ్యం మరియు భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందని అన్నారు. మరుగుదొడ్లు, నీటి సరఫరా, హాస్టల్ వసతులు ఎల్లప్పుడూ సక్రమంగా ఉండేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.
అనంతరం మార్కోడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల ఆవరణలో నిర్మిస్తున్న కొత్త తరగతి గదులు, కిచెన్ షెడ్, కాంపౌండ్ వాల్, మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించి, పది రోజుల్లోగా అన్ని పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని, ఎలాంటి లోపాలు తలెత్తినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొత్తగా చేపడుతున్న నిర్మాణాలకు అవసరమైన విద్యుతీకరణ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ప్రధానోపాధ్యాయులు ముత్తయ్య, రామకృష్ణ, బోధన, బోధనే తర సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ నిర్మాణానికి కీలక ముందడుగు, మార్కెట్ నిర్మాణానికి 15 ఎకరాల భూమి కేటాయింపు.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.మత్కేపల్లి గ్రామంలో ఆధునిక సౌకర్యాలతో వ్యవసాయ మార్కెట్ నిర్మాణానికి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని చింతకాని మరియు ముదిగొండ మండలాలకు సంబంధించి నూతన వ్యవసాయ మార్కెట్ నిర్మాణం కొరకు చర్యలు చేపట్టడం జరిగింది.
గతంలో మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ నిర్మాణం కోసం ప్రభుత్వం 8 ఎకరాల భూమిని కేటాయించింది. అయితే, ఇటీవల ఎజిలిటీ (ఆస్త్రఅశ్రీఓఎ) కంపెనీ ప్రతినిధులు మార్కెట్ కమిటీ స్థలాన్ని పరిశీలించిన అనంతరం, ఆధునిక మార్కెట్ నిర్మాణానికి కనీసం 15 ఎకరాల స్థలం అవసరం అని సూచించారు. ఈ విషయాన్ని గమనించిన మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ అంబటి వెంకటేశ్వరరావు , అదనంగా మరో 7 ఎకరాల భూమి కేటాయించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ భట్టి విక్రమార్క మల్లు కి విన్నపం సమర్పించారు.
తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సానుకూల స్పందనతో, వారి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా కలెక్టర్ తక్షణమే చర్యలు చేపట్టారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం, చింతకాని మండల తహసీల్దార్ (ఎంఆర్ఓ) మత్కేపల్లి గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 41లోని, వ్యవసాయానికి అనువుగా లేని ప్రభుత్వ భూమిలో మొత్తం 15 ఎకరాలు వ్యవసాయ మార్కెట్ నిర్మాణానికి కేటాయించడం జరిగింది.
ఈ నిర్ణయంతో మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి బలమైన పునాది పడింది. ఆధునిక వసతులతో కూడిన మార్కెట్ ఏర్పడితే, చింతకాని, ముదిగొండ మండలాలతో పాటు పరిసర గ్రామాల రైతులకు తమ వ్యవసాయ ఉత్పత్తులకు మెరుగైన ధరలు లభించడంతో పాటు, రవాణా ఖర్చులు తగ్గి ఆర్థికంగా లాభపడే అవకాశం ఏర్పడుతుంది.
రైతుల సంక్షేమమే లక్ష్యంగా తీసుకొని, మార్కెట్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ భట్టి విక్రమార్క మల్లు కి, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు కి, జిల్లా యంత్రాంగానికి, అలాగే మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు కి మరియు అధికారులకు రైతుల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు.మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ రైతుల ఆశల ప్రతీకగా నిలవబోతోంది

## నాగులవంచ గ్రామం లో సీఎం కప్ ఆటల పోటీలు ప్రారంభం





సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జవీ జఖూ ఆటల పోటీలనూ నాగులవంచ గ్రామంలో పాఠశాల ఎవీ కనపర్తి వెంకటేశ్వరావు అద్యక్షతన నిర్వహించరు..
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లిమత్కేపల్లి మర్కెట్ కమిటి చైర్మన్ అంబటి వెంకటేశ్వరావు పాల్గున్ని క్రీడా పోటిలు ప్రారంభించారు
ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ, గ్రామీణ యువతలోని క్రీడా ప్రతిభను వెలికితీయడం, గ్రామస్థాయి నుంచే ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించడం ఈ పోటీల ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. క్రీడల ద్వారా యువతలో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం పెరుగుతాయని. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభను బయట ప్రపంచానికి చాటిచెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో వీజూా రామరావు, దేవలయం చైర్మన్ నారగాని శ్రీనివసరావు ,మాజీ సర్పంచ్ కంభం వీరభద్రం, వార్డు మెంబర్లు గురిజాల జయ ,బాల కుమార్ , అన్నెపొగు రవి ,నాయకులు అలస్యం బసవయ్య , మద్దినేని వెంకటేశ్వర్లు , యరదేశి గొపాలరావు , కోలేటి నాగేశ్వరరావు , ఎల్లంపల్లి సతీశ్ ,ముత్తినేని వెంకటేశ్వర్లు ,ఎల్లంపల్లి సీతారామయ్య ,సెక్రెటరీ చిరంజీవి, పూనాటి వెంకటేశ్వర్లు, కృష్ణరావు , నాగేశ్వరరావు ,ఉపాధ్యాయులు దండా లక్ష్మణరావు, పంచాయతి సిబ్బంది మరియు ఆరు గ్రామాలకు సంబంధించిన ,విద్యార్థులు,క్రీడాకారులు పాల్గున్నారు

## హత్య కేసులో వ్యక్తికి జీవిత ఖైదు




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), జనవరి 22, హత్య కేసులో జీవిత ఖైదీ విధిస్తూ కొత్తగూడెం ప్రధాన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ గురువారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. మణుగూరు కు చెందిన మహమ్మద్ మహబూబ్ బాష 25 ఆగస్టు 8 న తాను మణుగూరు పోలీస్ వారికి ఇచ్చిన ఫిర్యాదు లో తన తో కలిసి నలుగురు అన్నదమ్ములు ముగ్గురు అక్క చెల్లెళ్ల ల మీద తన తల్లి ఏం.డి.లాల్ బీ తమ పేరు మీద 12 సంవత్సరంల క్రితం డబ్బులు ఫిక్స్ డిపాజిట్ చేసినదని అవి అన్నదమ్ము లందరూ సమానంగా పంచుకోమని చెప్పగా హామీ ఇచ్చాను. అని ఫిక్స్ డిపాజిట్ ను రద్దు చేసి డబ్బులు తీసుకోగా 8 లక్షలు రాగా అట్టి డబ్బులు నలుగురం అన్నదమ్ముల పంచుకుందామని మా మూడవ అన్న మహమ్మద్ ఇబ్రహీం సుందరయ్య నగర్ మణుగూరు కు చెందిన మా అన్న మహమ్మద్ ఇబ్రహీం మాపై గొడవ చేస్తూ డబ్బులు నాకు సగం రావాలని నా ఒక్కని కే సగం వాటా ఇవ్వలేదని గొడవ పడ్డాడు అప్పటినుండి మూడవ అన్న మహమ్మద్ ఇబ్రహీం మాపై కక్ష పెంచుకొని మమ్మల్ని చంపుతానని బెదిరించే వాడు. పార్టీ డబ్బులు సగం ఇవ్వలేదని తనతో తన భార్యతో గొడవ పడినాడని వారి అంతు చూస్తామని మిమ్మల్ని భూమి మీద బతకానివ్వన ని బెదిరించేవాడని సుమారు వారం రోజుల క్రితం కూడా ఇబ్రహీం తన ఇంటి దగ్గరికి వచ్చి బెదిరించాడని తన భార్య హాబీబిబి ప్రతిరోజు ఉదయం నీటి పంపు దగ్గరికి వెళ్లి నీళ్లు తీసుకొని వస్తుందని అలాగే 2020 ఆగస్టు 8 న ఉదయం 7:30 కు నీటి కొరకు వెళుచుండగా వెనుక నుండి మహమ్మద్ ఇబ్రహీం వచ్చి పొడవైన కత్తితో మెడమీద నరికి పారిపోయినాడు. చుట్టుపక్కల వారు 108 ను పిలిపించగా వచ్చి పరీక్షించగా అక్కడే తన భార్య చనిపోయినదని ఏం.డి.ఇబ్రహీం కు సగం డబ్బులు ఇవ్వలేదని కక్ష పెంచుకొని కిరాతకంగా చంపాడని తగిన చర్య తీసుకోమని మణుగూరు పోలీసు వారికి ఫిర్యాదు చేయగా అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం .ఏ. షూకూర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశారని, అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్. భాను ప్రకాష్ కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో 15 మంది సాక్షులను విచారించారు. మహమ్మద్ ఇబ్రహీం పై నేరాభియోగము రుజువు అయినదని కోర్టు భావించి జీవిత ఖైదు రూ .1,000/- జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. పి.వి.డి. లక్ష్మి ప్రాసిక్యూషన్ నిర్వహించారు. ప్రస్తుత మణుగూరు ఎస్. హెచ్. ఓ. పి. నాగబాబు కోర్టు నోడల్ ఆఫీసర్ డి. రాఘవయ్య, కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎన్ .వీరబాబు,( కోర్టు డ్యూటీ ఆఫీసర్ )పిసి ఎం. అశోక్ లు సహకరించారు.

## ఉపాధి హామీ పనులు ప్రారంభించిన సర్పంచ్ ఆళ్ల మణెమ్మ.

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.
చింతకాని మండలం సీతంపేట గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనులు ప్రారంభించిన గ్రామ సర్పంచ్ ఆళ్ల మణి
ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాల రమేష్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు



# సి కే న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరణ...

పెబ్బేరు మున్సిపాలిటీ జనవరి /22 (సి కే న్యూస్ ) పెబ్బేరు మండలంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బలవర్ధన్ ఆధ్వర్యంలో సి కె న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాలవర్ధన్,తరుణ్, వడ్డే రమేష్, ప్రకాష్,కిరణ్ కుమార్, జ్యోతిష్ కుమార్ రాజేంద్రప్రసాద్, బాలరాజు,రాముడు, రాజేంద్రప్రసాద్, పాల్గొనడం జరిగింది..



## ఎమ్మెల్యే విజయుడిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్న:- వల్లపు రెడ్డి శ్రీధర్ రెడ్డి



పెబ్బేర్ మున్సిపాలిటీ జనవరి/22 (సి కే న్యూస్) జోగులాంబ గద్వాల జిల్లా, వడ్డేపల్లి మండలం పైపాడ్ గ్రామంలో సీసీ రోడ్ల శంకుస్థాపన సందర్భంగా అలంపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే విజయుడిపై ఎంపీ చేసిన దాడిని, అనుచిత వ్యాఖ్యలను బి ఆర్ ఎస్ నాయకుడు ,సామాజిక కార్యకర్త వల్లపు రెడ్డి శ్రీధర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.
ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ఒక శాసనసభ్యుడిని గౌరవించాలనే కనీస స్పృహ లేకుండా, ప్రోటోకాల్ నిబంధనలను తుంగలో తొక్కి కాంగ్రెస్ ఎంపీ వ్యవహరించడం సిగ్గుచేటు,“ అని మండిపడ్డారు. శంకుస్థాపన కార్యక్రమంలో ప్రోటోకాల్ లేని మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చేత కొబ్బరికాయ కొట్టించడాన్ని ఎమ్మెల్యే విజయుడు ప్రశ్నిస్తే.. సమాధానం చెప్పలేక “కొబ్బరికాయ కొట్టడానికి ఎవడ్రా నువ్వు?“ అంటూ ఒక దళిత ఎమ్మెల్యేపై ఎంపీ రెచ్చిపోయి దాడి చేయడం కాంగ్రెస్ పార్టీ అహంకారానికి నిదర్శనమని అన్నారు.
రౌడీయిజం చెలాయించాలని చూస్తే బీఆర్ఎస్ శ్రేణులు చూస్తూ ఊరుకోరని, ఎమ్మెల్యే విజయుడికి బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో ప్రజాక్షేత్రంలో తగిన బుద్ధి చెబుతామని వ్యక్తం చేశారు.

## బాధిత కుటుంబానికి ఆర్ధిక సాయం, కాంగ్రెస్ యువ నాయకుడు సంద్రగు శ్రీకాంత్



జనవరి 22 (సీ కే న్యూస్) చేగుంట/చేగుంట మండలం రాంపూర్ గ్రామానికి చెందిన కాశబోయిన స్వామి ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు, కాంగ్రెస్ యువ నాయకులు సంద్రగు శ్రీకాంత్ 50 కిలోల బియ్యం ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ స్వామి కుటుంబానికి అన్నివేలలా అండగా తెలియజేశారు,
ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ సర్పంచ్ కాశబోయిన నాగమణి సుదర్శన్, ఉప సర్పంచ్ కాశబోయిన సిద్ధిరాములు, గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సిహెచ్ అశోక్, చేగుంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాశబోయిన శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ మహేష్, గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కాశబోయిన అశోక్, యూత్ అధ్యక్షులు కాశబోయిన సుధీర్, ప్రధాన కార్యదర్శి చెంది సిద్ధిరాములు, కాశబోయిన కాశీనాథ్, కాశబోయిన తిరుపతి, బిక్షపతి, కైలాసం, కిష్టయ్య, మధు, గ్రామ ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా భారత్ సమాచార్ 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించిన.తుంబూరు దయాకర్ రెడ్డి.




సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి చేతుల మీదుగా గురువారం 2026 భారత్ సమాచార్ క్యాలెండర్ ను ఘనంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, వివిధ నియోజకవర్గాల నాయకుల మధ్య ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి గా పనిచేస్తున్న భారత్ సమాచార్ లాంటి పత్రిక ఇప్పటి సమాజానికి అవసరం అని, నిజాలను నిర్భయంగా వెలుగులోకి తెచ్చే భారత్ సమాచార్ వాస్తవ వార్త లను ప్రజల ముంగిట ఉంచుతుందని సమాజానికి దారి చూపే బాధ్యతను ఈ పత్రిక యాజమాన్యం సమర్థ వంతంగా నిర్వహిస్తొందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వివిధ నియోజకవర్గాల నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు పత్రిక విలేకరులు గండారపు రామారావు,పెంటి వెంకటేశ్వర్లు, వేముల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## చోరీ కేసులో నిందుతుడు అరెస్ట్ రిమాండ్ కు తరలింపు: చింతకాని ఎస్సై.




సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి .చోరీ కేసులో నిందుతుడిని అరెస్ట్ రిమాండ్ కు తరలించినట్లు చింతకాని ఎస్సై వీరేందర్ తెలిపారు.
వందనం గ్రామానికి చెందిన గుర్రం శ్రీనివాస్ రావు అతని కుటుంబ సభ్యులతో ఈనెల 15 తారీకు నాడు తిరుపతి దర్శనానికి వెళ్లి తిరిగి 20వ తారీకు ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళం పగలగొట్టి ఉండగా గమనించి ఎవరో దొంగలు పడ్డారని ఇంట్లోకి వెళ్లి చూడగా ఇంట్లో బీరువాలో ఉన్న బంగారు వస్తువులు వెండి వస్తువులు కొంత నగదు మరియు టీవీ కనిపించకపోవడంతో చింతకాని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని తెలిపారు. కేసు నమోదు చేసి అట్టి దొంగతనానికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులలో ఒక వ్యక్తిని ఈరోజు చింతకాని ఎస్ఐ తన సిబ్బందితో వందనం గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా దొంగతనం చేసిన సొమ్ముతో ఇద్దరు వ్యక్తుల్లో ఒక వ్యక్తి కాకరకాయల నరేష్ (వందనం గ్రామం) అను వ్యక్తి పారిపోతుండగా పట్టుకొని అతని వద్ద నుండి దొంగతనం చేసిన వస్తువులను రికవరీ చేసి అతని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది. మరో నిందితుడు కందుకూరి సోమాచారి (సత్తుపల్లి) పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. కేసు చెందించిన
ఎస్సై ఎన్ వీరేందర్, ఏఎస్ఐ లక్ష్మణ్ చౌదరి, హెచ్ సి రాములు, హెచ్ సి శ్రీనివాస్, పీసీ గజేంద్ర , పిసి శ్రీనివాస్, వైరా ఇంచార్జ్ ఏసీపీ వసుంధర యాదవ్ అభినందించారు.

## రోడ్డు భద్రతా మాసోత్సవాల అవగాహన ర్యాలీ...



పెబ్బేరు జనవరి22 (సి కే న్యూస్)అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత మహా ఉద్యమం, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా పెబ్బేరు మండల కేంద్రంలో గురువారం ఎంవిఐ వాసుదేవరావు,ఎస్ఐ యుగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆటో,వాహనాల డ్రైవర్స్, స్థానిక యువత, పౌరులతో కలిసి గురువారం భారీ రోడ్డు భద్రత అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఆర్టీఏ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ కర్నూల్ బైపాస్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఎంవిఐ వాసుదేవరావు, ఎస్ఐ యుగేందర్ రెడ్డి ప్రజలకు రోడ్డు భద్రతపై ముఖ్య సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరమని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.అలాగే మైనర్లు బైకులు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని, రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు.ప్రస్తుత సమాజంలో దేశ రక్షణలో కంటే రోడ్డు ప్రమాదాల బారినపడి మృత్యువాత పడేవారే ఎక్కువగా ఉన్నారన్నారు.ఈ ప్రమాదాలను నివారించడం, ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యం చేరడం లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర పోలీస్ శాఖ అరైవ్ అలైవ్ అనే రోడ్డు భద్రత మహా ఉద్యమం ప్రారంభించడం జరిగిందన్నారు.ప్రయాణ సమయంలో ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే పెబ్బేరు పట్టణంలోని ప్రవేట్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఆర్టీఏ, పోలీసు అధికారులు ప్రజలతో కలిసి రోడ్డు భద్రతపై నినాదాలు చేస్తూ అవగాహన కల్పించారు

## చౌటుప్పల్ టు వయా సంఘం బోనగిరి కి వెళ్లేందుకు బస్సు సౌకర్యం లేక విద్యార్థులు గ్రామస్తులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.




సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 22. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని సంఘం గ్రామంలో.
గ్రామ సర్పంచ్ తాడూరి లలిత లింగస్వామి మరియు బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహ ముదిరాజ్, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు వరికుప్పల మల్లేశం,సంఘ మాజీ సర్పంచ్ కాసుల కృష్ణ ,వరికుప్పల నరసింహ తాడూరి శ్రీకాంత్ శ్రీరామ్ వెంకటేశం నరేందర్ నవీన్ చారి విద్యార్థులు కాలేజీ విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొని సంగం కూడలి చౌరస్తాలో ధర్నా చేపట్టినారు. మీడియాతో మాట్లాడుతూ మధ్యాహ్నం కూడా బస్సు సౌకర్యం లేక అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని, వృద్ధులు జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే మధ్యాహ్నం కూడా ఒక ట్రిప్పు బస్సు వచ్చే సౌకర్యం ఉంటే బాగుంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, వ్యాపారస్తులు చౌటుప్పల్ కి వెళ్లి వచ్చే విధంగా గవర్నమెంట్ హాస్పిటల్ కు వెళ్లి చెక్ అప్ కోసం వెళ్లి రావాలంటే బస్సు సౌకర్యం లేక చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు, ఆదివారం కూడా బస్సు రెగ్యులర్గా వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని,గ్రామస్తులు స్థానిక ప్రజాప్రతినిధులను స్థానిక ఎమ్మెల్యేని మీడియా ద్వారా వారి ఆవేదనను తెలిపినారు. ప్రభుత్వము అధికారులు స్పందించకుంటే యాదగిరి డిపో ముందు ధర్నా చేపడతామని హెచ్చరించినారు.

## సి కె న్యూస్ దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ.

- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తుమ్మల శ్రీనివాస్ ఆధ్వర్యంలో.



సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 22. యాదాద్రి భువనగిరి జిల్లా మండలం పరిధిలోని నర్సాయిగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తుమ్మల శ్రీనివాస్ పాల్గొని సి కే న్యూస్ క్యాలెండర్ ను ఆవిష్కరించినారు.
మీడియాతో మాట్లాడుతూ నిజాని నిర్భయంగా తెలియజేసే పత్రిక సి కె న్యూస్ దినపత్రిక అని అన్నారు.
ప్రజలకు ప్రభుత్వానికి మధ్యన వారధిగా ఉంటూ మంచి వార్తలు అందిస్తుందని సి కే న్యూస్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపినారు.
ఈ క్యాలెండర్ ఆవిష్కరణలో వలిగొండ భువనగిరి నియోజకవర్గ ఇన్చార్జి రిపోర్టరు జి బాలరాజు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి. సమక్షంలో.

సీకే న్యూస్ దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ.



సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 22.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని వర్కుడుపెల్లి గ్రామంలో బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి పాల్గొని.
సి కే న్యూస్ దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించినారు.
మీడియాతో మాట్లాడుతూ నిజాని నిర్భయంగా ప్రజలకు తెలియజేసే పత్రిక సి కె న్యూస్ దినపత్రిక అని అన్నారు.
ప్రజలకు ప్రభుత్వానికి మధ్యన వారధిగా ఉంటూ మంచి వార్తలు అందిస్తుందని సి కే న్యూస్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపినారు.
ఈ క్యాలెండర్ ఆవిష్కరణలో వలిగొండ భువనగిరి నియోజకవర్గ ఇన్చార్జి రిపోర్టరు జి బాలరాజు పాల్గొన్నారు.

## వలిగొండ మండల కేంద్రంలోచేనేత రుణమాఫీ మరియు సమస్యలపై రిలే నిరాహార దీక్ష.




సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 22. యాదాద్రి భువనగిరి వలిగొండ మండల కేంద్రంలో పద్మశాలి సంఘం మరియు మార్కండేయ సంఘం ఆధ్వర్యంలో 22 -01-2026 ఉదయం 10 గంటలకు పద్మశాలి మరియు చేనేత కార్మికులు పెద్ద ఎత్తున రిలే నిరాహార దీక్షను చేపట్టారు మా యొక్క డిమాండ్ ఏమనగా

1. చేనేత రుణమాఫీ వెంటనే మాఫీ చేయాలి
2 నేతన్న పొదుపు పథకాన్ని నిధులు వెంటనే విడుదల చేయాలి 3. నేతన్న భరోసా కి నిధులు వెంటనే విడుదల చేయాలి
4. నేతన్న వర్క్ షెడ్లకు స్థలాలను వెంటనే ఏర్పాటుచేయాలి
5. నేతన్న అభివృద్ధి కొరకు ప్రభుత్వం నూతన పథకాలను ఏర్పాటు చేసి చేనేతకు బాసతగా నిలవాలి
6. నేతలకు హెల్త్ కార్డు వెంటనే ఏర్పాటు చేయాలి
7. చేనేత కార్మికులకు జిఎస్టి తొలగించాలి

ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ బడుగు సత్యనారాయణ పద్మశాలి సంఘం అధ్యక్షులు గంజి వెంకటేశ్వర్లు పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు సాయినియాదగిరి , చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు జెల్లా నరేందర్ (నందు), నామాల జగన్మోహన్, ఎలగందుల లెనిన్, పెండెం విగ్నేష్, వంగరి రమేష్, మిరియాల వెంకటేశం, రాపోలు శ్రీనివాస్, గంజి బాల నరసింహ, ఎక్కలదేవి శ్రీనివాస్ , జెల్లనరహరి, రచ్చ సంతోష్, గర్దాసు మనోహర్, హైట్ పాముల మీనయ్య, గుంటి రవీందర్, పారుపల్లి నరసింహ, బోడో కుమార్, మహేశ్వరం చంద్రమౌళి, చిందం యాదగిరి, పసునూరి ప్రభాకర్, బోద ఈశ్వర్, కర్నాటి వెంకటేశం, చిందం సత్యనారాయణ, సుంకి విక్రమ్, గుంటి రమేష్, కూరపాటి నవీన్, మరియు చేనేత కార్మికులు పాల్గొన్నారు

## రేగళ్ల, శేఖరం బంజర్ ఆరోగ్య కేంద్రాల తనిఖీ.

● డీఎంహెచ్ఓ డా. తుకారాం రాథోడ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 22,**గురువారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, శేఖరం బంజర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లను సందర్శించారు. ఈ సందర్భంగా రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న శ్రమదానం సమిష్టి భోజనం కార్యక్రమాన్ని పరిశీలించారు. కేంద్ర పరిసరాల పరిశుభ్రత, వాడకం లేని పరికరాలను తొలగించిన విధానంపై సంతృప్తిని వ్యక్తం చేశారు.

అదేవిధంగా శేఖరం బంజర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన మీటింగ్ హాల్ నిర్వహణపై సమీక్ష నిర్వహించి, అక్కడ జరుగుతున్న పనితీరును నిశితంగా పరిశీలించారు.

అనంతరం జిల్లా కార్యాలయంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించి, జిల్లాలో అమలవుతున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాలపై సమగ్ర సమీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో డెమో నాగలక్ష్మి, డిపి ఎం ఓ మోహన్, డిపి యు సలితతో పాటు వైద్యులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారాయణఖేడ్ బీఎస్పీ ఇన్‌చార్జిగా అనుముల తుకారం బాధ్యతల స్వీకరణ



**జనవరి (22) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.**
నారాయణఖేడ్ నియోజకవర్గ బహుజన సమాజ్ పార్టీ ఇన్‌చార్జిగా అనుముల తుకారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బహుజన రాజ్యాధికార సాధనే అంతిమ లక్ష్యంగా గ్రామ గ్రామాన బహుజనుల ఐక్యత కోసం నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు.

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సహా మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే తన ధ్యేయమని పేర్కొన్నారు. భారత రాజ్యాంగాన్ని కచ్చితంగా అమలు చేయడమే బీఎస్పీ లక్ష్యం అని తెలిపారు. బహుజనుల హక్కులు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం సాధన కోసం పార్టీని నియోజకవర్గం మొత్తం మరింత బలోపేతం చేస్తామని ఆయన అన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ

అణగారిన వర్గాలు,సమస్యలను ప్రజా ఉద్యమంగా తీసుకెళ్లి, వారి హక్కుల కోసం బీఎస్పీ ముందుండి పోరాడుతుందని అనుముల తుకారం గారు స్పష్టం చేశారు.

## రైతు గుర్తింపు కార్డు దరఖాస్తు చేసుకొని రైతులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలి - సర్పంచ్ చాపలమడుగు వీరబాబు



**సి.కె న్యూస్, చింతకాని ప్రతినిధి:**చింతకాని పరిధిలో తిరుమలాపురం గ్రామంలోని రైతు సోదరులకు ™ాజుూ ఆదేశాల మేరకుప్రతి ఒక్కరూ రైతు ఎవరైతే రైతు గుర్తింపు కార్డు కొరకు ఇప్పటిదాకా దరఖాస్తు చేసుకోలేదో వారికీ రైతు భరోసా. పీఎం కిసాన్ వర్తించదు కావున త్వరగా వాళ్ళు మాత్రమే మీకు దగ్గరలో ఉన్న ఏ మీసేవ లో ఐనా సరే వెళ్ళి దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు కోసం మీసేవ కు వెళ్ళేటపుడు . మీ పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు, ఆధార్ కి లింక్ ఉన్న ఫోన్ తీసుకుని వెళ్లాలి తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు

## ఇకపై ఆన్లైన్ ద్వారానే ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సరఫరా

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మన ఇసుక వాహనం పైలట్ ప్రాజెక్ట్ అమలు.
● జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్...




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్) జనవరి 22,**తెలంగాణ రాష్ట్రంలో ఇసుక రవాణా, సరఫరా వ్యవస్థను పూర్తిగా పారదర్శకంగా, నియంత్రిత విధానంలో అమలు చేయాలనే స్పష్టమైన లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం 'మన ఇసుక వాహనం' ఆన్లైన్ సాండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ను ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఇసుక అక్రమ రవాణా, నిల్వలు,అవినీతి వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ఈ కొత్త విధాన ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్న ఈ విధానాన్ని ముందుగా పైలట్ ప్రాజెక్ట్‌గా జిల్లాలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యం లో తెలంగాణ రాష్ట్ర గనులు & భూగర్భ శాఖ ఆధ్వర్యంలో, తెలంగాణ స్టేట్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ టీజీఎండీసీ అధికారులు సంయుక్తంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న తహసిల్దార్లు, ఎంపిడివో లు, ఆర్డీవోలు, పంచాయతీ సెక్రటరీ లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో 'మన ఇసుక వాహనం' ఆన్లైన్ వ్యవస్థ పని విధానం, ఇసుక బుకింగ్ విధానం, రవాణా అనుమతులు, జీపీఎస్ ట్రాకింగ్, చెల్లింపుల విధానం, ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియ వంటి అంశాలపై విస్తృతంగా వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇకపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇసుక సరఫరా పూర్తిగా మన ఇసుక వాహనం ఆన్లైన్ సిస్టమ్ ద్వారానే జరుగుతుందని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, గృహ నిర్మాణ పనులు, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు సహా అన్ని అవసరాల కోసం మాన్యువల్ కూపన్ల ను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి అనుమతి, ప్రతి రవాణా, ప్రతి లావాదేవీ పూర్తిగా ఆన్లైన్ విధానంలోనే జరుగుతుందని, ఇందులో ఎలాంటి మానవ జోక్యం ఉండదని అన్నారు. మండలాల వారీగా ఇసుకకు ఉన్న డిమాండ్‌కు అనుగుణంగా తక్షణమే ఇసుక లభ్యత ఉన్న రీచ్‌లను గుర్తించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గుర్తించిన రీచ్‌ల వివరాలు, రవాణా సామర్థ్యం, రోజువారీ సరఫరా వివరాలను సమగ్రంగా ఏడి మైన్స్ కార్యాలయానికి నివేదించాలని సూచించారు. తద్వారా ఇసుక కొరత లేకుండా ప్రజలకు సకాలంలో సరఫరా చేయవచ్చని తెలిపారు. ఈ కొత్త విధానం సమర్థవంతంగా అమలవ్వాలంటే అన్ని స్థాయిల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. తాసిల్దార్లు, ఎంపిడివోలు, ఆర్డీవోలు, పంచాయతీ సెక్రటరీలు సహా జిల్లా వ్యాప్తంగా ఉన్న అధికారులు ఈ వ్యవస్థపై పూర్తి స్థాయిలో శిక్షణ పొందారని, ఫీల్డ్ స్థాయిలో కూడా పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణా, నిల్వలు, ధరల పెంపు వంటి అంశాలపై కఠిన నియంత్రణ చర్యలు అమల్లోకి వస్తాయని హెచ్చరించారు.

ఈ ఆన్లైన్ సిస్టమ్ ద్వారా ప్రజలకు పారదర్శకంగా, వేగంగా, నమ్మకంగా, అవినీతి రహితంగా ఇసుక లభ్యత కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పైలట్ ప్రాజెక్ట్ విజయవంతమైతే, రాష్ట్రవ్యాప్తంగా ఇదే విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ అవగాహన సదస్సులో ఏడీ మైనింగ్ అధికారులు, పి ఓ టీజీఎండీసీ , సీజీజీ(హైదరాబాద్) ప్రతినిధులు, మండల స్థాయి తహసిల్దార్లు (ఎమ్ ఆర్ ఓ లు), ఎంపిడివోలు (ఎంపీడీఓ లు ) తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## భరిణికం లో పశు ఆరోగ్య శిబిరం

**పరవాడ, సి కె న్యూస్** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పశు ఆరోగ్య శిబిరాలలో భాగంగా మండలం లోని, భరణికం గ్రామంలో లంకెలపాలెం పశువైద్యులు డా.అనూష మట్టే ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ పశు ఆరోగ్య శిబిరాన్ని పరవాడ పశు సంవర్ధక శాఖ సబ్ డివిజనల్ అసిస్టెంట్ డైరక్టర్ డాక్టర్ రామకృష్ణ కీర్తి ప్రారంభించి అధ్యక్షత వహించారు. రైతులు, పశుపోషకుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని నిర్వహిస్తున్న ఈ పశు ఆరోగ్య శిబిరాలలో పశువులకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు పశువులు సకాలంలో ఎదకు రాని పశువులకు వైద్యం అందిస్తారని డా.రామకృష్ణ కీర్తి తెలిపారు. అకాల మరణంతో జరిగే ఆర్థిక నష్టాన్ని నివారించేందుకు అత్యధిక సబ్సిడీతో పశు బీమా పథకాన్ని అమలు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది అని డా.రామకృష్ణ కీర్తి పశు పోషకులకు ఈ పథకం గురించి సంపూర్ణంగా వివరించారు. ఈ నెల 19 వ తేదీ నుంచి 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించి తద్వారా పశువులకు ఉచిత వైద్య సేవలు అందించ నున్నారు. పశువులకు అనగా లేగదూడలకు, గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు ఇస్తారని, అలాగే ఇతర అనారోగ్య సమస్యలకు ఈ శిబిరాలలో వైద్యం అందిస్తారని పాడి రైతులను తెలిపారు. లేగ దూడలు, గొర్రెలు, మేకలు, కోళ్లలో పరాన్నజీవుల నియంత్రణకు నట్టల నివారణ మందులు, అంటు వ్యాధుల నుండి రక్షణకు వ్యాధి నిరోధక టీకాలు, సకాలంలో ఎదకు రాని పశువులకు మరియు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు, గర్భ ధారణ, పాల ఉత్పత్తి, పోషణ, పశువుల సంరక్షణ, పోషకాహారం పై అవగాహన కల్పించారు. తద్వారా పశువుల ఆరోగ్యం మెరుగుపడి పాల దిగుబడి, ఎదుగుదల ఉత్పాదకత పెరగనున్నాయి అని వివరించారు.



పశు ఆరోగ్య శిబిరాల ద్వారా పశు బీమా పథకం పై రైతులకు అవగాహన కల్పించనున్నామని డాక్టర్ రామకృష్ణ కీర్తి తెలిపారు. ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు, పందులకు పశు బీమా వర్తిస్తుంది. వాటి అకాల మరణం వలన పశు పోషకులు తీవ్రంగా నష్ట పోతున్నారని ఆ నష్టాన్ని భర్తీ చేయడానికి ఈ పశు బీమా పథకాన్ని ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చింది అని తెలిపారు. ఈ పథకం కింద బీమా ప్రీమియం పై 85 శాతం వరకూ ప్రభుత్వం రాయితీ ఇస్తుందని, రైతులు కేవలం 15 శాతం చెల్లిస్తే సరిపోతుంది. పశువు మరణించిన వెంటనే అవసర మైన ధ్రువీకరణ పూర్తయిన తరువాత బీమా పరిహారం నేరుగా రైతు బ్యాంకు ఖాతా లోకి జమ అవుతుంది అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశు సంవర్ధకశాఖ సబ్ డివిజనల్ అసిస్టెంట్ డైరక్టర్ డాక్టర్ రామకృష్ణ కీర్తి కోరారు. ఉచిత వైద్య పరీక్షలతో పాటు అదే సమయంలో పశు బీమా పథకంలో నమోదు చేసుకోవచ్చున్నారు. ఒక రైతుకు గరిష్టంగా 10 ఆవులు లేదా గేదెలు, 100 గొర్రెలు లేదా మేకలు, 50 పందులకు బీమా పొందడానికి రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించింది అని వారు తెలిపారు. కిసాన్ క్రెడిట్ కార్డులు ద్వారా లక్షా అరవై వేల రూపాయలను ఎటువంటి హామీ లేకుండా బ్యాంకుల ద్వారా రుణం పొందచ్చని డా.కీర్తి తెలిపారు. కాలానుగుణంగా పాడి పశువులలో వచ్చే వ్యాధులు, గర్భకోశ వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు, సకాలంలో పశువులలోఎద గుర్తించుట, చూలు కట్టు విధానం, ఎక్కువ శాతం ఆడ పెయ్యలు పుట్టే లింగ నిర్ధారిత వీర్యం పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ ఉచిత ఆరోగ్య శిబిరంలో 20 పశువులకు వైద్యం అందించారు .15 పాడి పశువులకు చూడి నిర్ధారణ తనిఖీలు, గర్భకోశ వ్యాధులకు వైద్యం, 50 లేగదూడలకు, గొర్రెలు, మేకలు, పశువులకు నట్టల నివారణ మందులు అందించి తాగించారు. ఈ శిబిరంలో సుమారు 145 పాడి పశు వులకు వైద్య సేవలు అందించారు. పశువులు సకాలంలో ఎదకు రావడానికి మందులు, ఖనిజ మిశ్రమం ప్యాకెట్లు పాడి రైతులకు అందజేసారు. ఈ శిబిరంలో లంకెలపాలెం పశువైద్యులు డా. అనూష వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొండా తాతారావు, జనసేన నాయకులు పెద్దిశెట్టి రామారావు, నీటి సంఘం అధ్యక్షులు బొండా గోవిందు, నీటి సంఘం ఉపాధ్యక్షులు పెద్దిశెట్టి సత్యారావు, గ్రామ పెద్దలు దాట్ల గణేష్ రాజు, బూత్ కన్వీనర్ నేతల సోమేష్, పాడి రైతులు, లంకెలపాలెం సిబ్బంది కల్యాణి, 1962 పశు సంచార వాహనం(అంబులెన్స్) సిబ్బంది డా. ఖైరున్నీసా, నందిని, దివ్య కిరణ్, పశు సంవర్ధక శాఖ సహాయకులు లక్ష్మణ్, భాస్కర్, శ్రీనివాస్, ట్రైనీ లక్ష్మణ్ ఈ పశువైద్య శిబిరంలో పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో సమావేశంలో ప్రగడ

**అచ్చుతాపురం, సి కె న్యూస్** మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుల సమావేశం రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వర రావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగడ నాగేశ్వర రావు మాట్లాడుతూ యువ నాయకులు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను యలమంచిలి నియోజకవర్గంలో అంగరంగ వైభవంగా నిర్వహించాలన్నారు. వచ్చే నెల మొదటి నుండి తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి ని, సంక్షేమాన్ని ప్రతి ఇంటికి చేరే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని, స్థానిక సంస్థల ఎన్నికల లక్ష్యంగా ఎలమంచి నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీని ముందుకు తీసుకువెళ్లాలని, నియోజవర్గంలో అన్ని స్థానాల్లోనూ కూటమి అభ్యర్థులు గెలుపు దిశగా ప్రతి ఒక్కరు కలిసి పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు, మండల అధ్యక్షులు పీలా తులసీరామ్, ఇత్తంశెట్టి సన్యాసి



నాయుడు, గొర్లి శివన్నారాయణ మూర్తి, గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో దొంగల హల్ చల్

**తల్లాడ, జనవరి 22 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:**తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో దొంగలు హల్చల్ చేశారు. ఇల్లల్లోకి జొరపడి నగదు బంగారం వెండి ఎత్తుకెళ్లారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అన్నారుగూడెం గ్రామానికి చెందిన ఏలూరు ఝాన్సీ చీకటి వెంకటేశ్వర్లు ఇల్లకు తాళాలు వేసుకొని పొలం పనుల నిమిత్తం పనికి వెళ్లారు. ఇది గమనించిన గుర్తు తెలియని దొంగలు ఇళ్లల్లోకి చొరబడి బీరువా తాళాలు పగలగొట్టి బీరువాలో ఉన్న బంగారం నగదు వెండి చోరీ చేశారు. ఏలూరు ఝాన్సీ ఇంట్లో 4 తులాల చంద్రహారం 70 వేల నగదు 15 తులాల వెండి పట్టీలు ఎత్తుకెళ్లారు. చీకటి వెంకటేశ్వర్లు ఇంట్లో వెండి గిన్నెలు దొంగిలించారు. స్థానికుల సమాచారంతో తల్లాడ పోలీసులు విచారణ చేపట్టి దర్యాప్తు చేస్తున్నారు.



## తీవ్ర అగాధంలోకి రూపాయి..



అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ అత్యంత అధ్వాన్న స్థాయికి పడిపోయింది. పతనంలో మరో నూతన రికార్డ్‌ను చవి చూసింది. భారతదేశ చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో బుధవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ ఏకంగా 92 చేరువకు పతనమయ్యింది. విదేశీ సంస్థగత మదుపర్లు వరుసగా తమ నిధులను తరలించుకుపోవడం, అమెరికా, భారత్ మధ్య వాణిజ్య ఒప్పంద అనిశ్చితి, పడిపోతోన్న రూపాయిని కాపాడటంతో మోడీ సర్కార్, రిజర్వ్ బ్యాంక్ విఫలం కావడంతో అత్యంత పేలవ ప్రదర్శన కనబర్చుతోంది. ఈ పరిణామాల నేపథ్యంలోనే జనవరి 21న ఒక్క పూటలోనే 76 పైసలు కోల్పోయి 91.73కు దిగజారింది. ఫారెక్స్ ఎక్స్ఛేంజీ మార్కెట్‌లో ఉదయం 91.05 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 91.74 కనిష్టాన్ని చవి చూసింది. దీంతో ఒక్క డాలర్‌కు రూ.91.73 చెల్లించాల్సిన దుస్థితి నెలకొంది. ఈ ఒక్క నెలలోనే రూపాయి విలువ 1.50 శాతం విలువ కోల్పోయింది. ఇంతక్రితం 2025 డిసెంబర్ 16న డాలర్‌తో రూపాయి మారకం విలువ 91.14 కనిష్ట స్థాయిని చవి చూసింది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ ముడి చమురు ధర 1.88 శాతం తగ్గి 63.70 డాలర్లుగా నమోదయ్యింది. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను తీవ్ర భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం అమాంతం పెరిగిపోనుంది.

## వరుస షాకులిచ్చి..
## భారీగా పడిపోయిన బంగారం ధరలు!



బ్రేకుల్లేకుండా దూసుకెళ్లిన బంగారం ధరలు నేడు శాంతించాయి. గత మూడ్రోజులుగా వరుస షాకులు తిన్న మహిళలకు నేడు కాస్త ఊరట లభించింది. ఇక ఇంట్లో ఏ శుభకార్యం జరిగినా మహిళలు బంగారు అభరణాలు ధరిస్తారు. ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రాల్లోని మహిళలందరూ బంగారానికి ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తారు. అనేక రకాల డిజైన్లతో లక్షల్లో విలువ చేసే కమ్మలు, నెక్లెస్లు, బ్యాంగిల్స్ వంటివి కొనుగోలు చేస్తుంటారు. ఆడవాళ్లకు ప్రతిరోజూ షాపింగ్ చేసిన బోర్ కొట్టదనడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పవచ్చు. కాగా గోల్డ్ రేట్లు ఎప్పుడెప్పుడు తగ్గుతాయా? అంటూ మహిళలు వేయి కళ్లతో ఎదురుచూస్తుంటారు. కాస్త పసిడి ధరలు తగ్గుముఖం పట్టగానే బంగారం షాపుల్లో ఎగబడుతారు. అయితే ఇటీవల బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు జరుగుతోన్న విషయం తెలిసిందే. ఈ రేట్లతో మహిళల్లో ఓసారి ఉత్సాహం నెలకొనగా... మరోసారి నిరాశకు గురవుతుంటారు. ముఖ్యంగా ఈ మధ్య కాలంలో బంగారం రేట్లు భారీగా పెరుగుతున్నాయి. కొంచెం తగ్గగానే డబుల్, ట్రిబుల్ ధర పెరుగుతుంది. ఇవాళ గోల్డ్ ప్రియులకు కాస్త ఊరట లభించింది. నిన్న 22 క్యారెట్లు.. 10 గ్రాముల బంగారం రూ.1,43,550 ఉండగా.. నేడు రూ. 2,100 తగ్గి రూ. 1, 41, 450గా ఉంది. ఇక నిన్న 24 క్యారెట్లు 10 గ్రాముల బంగారం ధర రూ.1,56,600 గా ఉంది. నేడు రూ.2,290 తగ్గి రూ.1,54, 310 గా ఉంది. కాగా ఈ నేపథ్యంలో నిన్నటి ధరతో పోలిస్తే ఇవాళ పసిడి ధరల్లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి.

## భారత్‌తో త్వరలోనే భారీ వాణిజ్య ఒప్పందం

స్విట్జర్లాండ్‌లోని దావోస్ వేదికగా జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్- 2026 సదస్సులో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాల్గొన్నారు. ఈ నేపథ్యంలోనే ఆయన భారత్-అమెరికా మధ్య జరగబోయే వాణిజ్య ఒప్పందం, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని ప్రశంసిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. మోదీపై తనకు అపారమైన గౌరవం ఉందన్నారు. ఆయన తనకు మంచి స్నేహితుడు మాత్రమే కాదు, ఒక అద్భుతమైన నాయకుడని కితాబిచ్చారు. ఇరు దేశాల మధ్య ఉన్న సంబంధాలు మోదీ నాయకత్వంలో మరింత బలోపేతం అయ్యాయని ఆయన పేర్కొన్నారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం (ఛీజీటవ ఆవజీశ్రీ) గురించి ట్రంప్ ఆశాభావం వ్యక్తం చేశారు. తాము భారత్‌తో ఒక అద్భుతమైన ఒప్పందాన్ని కుదుర్చుకోబోతున్నాం. దీనిపై చర్చలు తుది దశకు చేరుకున్నాయని అన్నారు. ఈ ఒప్పందం ఇరు దేశాల ఆర్థిక వ్యవస్థలకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని కామెంట్ చేశారు. ప్రపంచ దేశాలతో వాణిజ్యపరమైన సవాళ్లు ఉన్నప్పటికీ, భారత్‌ను అమెరికా ఒక నమ్మకమైన మరియు వ్యూహాత్మక భాగస్వామిగా చూస్తోందని ట్రంప్ స్పష్టం చేశారు. 2030 నాటికి ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 500 బిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా ఈ కొత్త ఒప్పందం ఉండబోతోందని సమాచారం. కాగా, గతంలో కొన్ని సుంకాల (ఱజీతీఱటటబ) విషయంలో విభేదాలు వచ్చినప్పటికీ, ట్రంప్ తాజా వ్యాఖ్యలతో ఆ అడ్డంకులు తొలగిపోయి, త్వరలోనే చారిత్రాత్మక వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## డాక్టర్ రెడ్డీస్ లాభం రూ.1,210 కోట్లు

డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ ఏకీకృత ఖాతాల ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో రూ.8,726.8 కోట్ల ఆదాయం, రూ.1,210 కోట్ల నికర లాభం ఆర్జించింది. ఈపీఎస్ రూ.14.53గా నమోదైంది. 2024-25 ఇదే కాలంలో ఆదాయం రూ.8,358.6 కోట్లు, నికర లాభం రూ.1,413 కోట్లుగా ఉన్నాయి. దీంతో పోలిస్తే ఈసారి ఆదాయం 4.4 శాతం పెరిగింది. నికర లాభం 14 శాతం క్షీణించింది. బ్రాండెడ్ ఔషధాల మార్కెట్లో బలమైన వృద్ధి నమోదైనప్పటికీ, అమెరికాలో లెనాలిడోమైడ్ విక్రయాలు తగ్గడం, కొత్త లేబర్ కోడ్ నిబంధనల వల్ల ఏర్పడిన అదనపు ఖర్చుల కారణంగా నికర లాభంలో క్షీణత నమోదైనట్లు కంపెనీ పేర్కొంది. '2025-26 మూడో త్రైమాసికంలో మా వృద్ధికి బ్రాండెడ్ వ్యాపారాల్లో కొనసాగుతున్న జోరు అనుకూలంగా నిలిచింది. విదేశీ మారక ద్రవ్య విలువలు మద్దతుగా నిలిచాయి. ఇది లెనాలిడోమైడ్ విక్రయాల తగ్గుదల ప్రభావాన్ని భర్తీ చేసింది. మా వాటాదారులకు దీర్ఘకాలిక విలువను సృష్టించేందుకు మా భవిష్యత్తు వ్యూహాలను అమలు చేయడం, కార్యాచరణ సామర్థ్యాన్ని పెంచుకోవడంపై దృష్టి సారించాం' అని ఫలితాల సందర్భంగా డాక్టర్ రెడ్డీస్ సహ ఛైర్మన్, ఎండీ జీవీ ప్రసాద్ అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-డిసెంబరు మధ్య కాలంలో డాక్టర్ రెడ్డీస్ రూ.26,077 కోట్ల ఆదాయంపై రూ.4,065 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. 2024-25 ఇదే 9 నెలల కాలంలో ఆదాయం రూ.24,047 కోట్లు, నికర లాభం రూ.4,060 కోట్లుగా ఉంది.

# గ్రీన్‌లాండ్‌లో ట్రంప్‌కి కావలసిందేమిటి?

ప్రపంచ భద్రతకు గ్రీన్‌లాండ్ కీలకం, వెనక్కి తగ్గేది లేదంటున్నారు ట్రంప్. వెనిజువెలా తర్వాత ట్రంప్ గ్రీన్‌లాండ్‌పై కన్నేయడంతో ప్రపంచం నివ్వెరపోతోంది. ఇదిలా ఉంటే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఓ వైపు యూరప్ దేశాలతో వ్యాపారం కోసం ఒప్పందాలు చేసుకుంటూ.. మరోవైపు వారిపైనే సుంకాలు విధిస్తానని బెదిరింపులకు దిగడంతో ట్రంప్‌కు ఆయా దేశాలు షాకిచ్చాయి. అమెరికాతో కుదుర్చుకుంటున్న ట్రాన్స్ అట్లాంటిక్ వాణిజ్య ఒప్పందానికి బ్రేక్ వేశాయి. వెనెజువెలా అధ్యక్షుడు మదురోపై దాడిచేసి ఎత్తుకొచ్చిన ఘటనను వారికి గుర్తు చేస్తున్నారు. అయితే యూరప్ దేశాలు మాత్రం ఈ బెదిరింపులకు లొంగేందుకు సిద్ధంగా లేవు. దీంతో గ్రీన్‌లాండ్‌పై ట్రంప్ బెదిరింపులకు నిరసనగా..యూరోపియన్ పార్లమెంట్ అమెరికాతో గత జులైలో సంతకం చేసిన వాణిజ్య ఒప్పందం అమలును తాత్కాలికంగా నిలిపేసింది. ట్రంప్, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ మధ్య గతజులైలో వాణిజ్య ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం ఇయు వస్తువులపై అమెరికా సుంకాలను 15 శాతానికి పరిమితం చేయాలని నిర్ణయించారు. బ్లాక్ అమెరికన్ ఎగుమతులపై సుంకాలను కూడా తగ్గించారు.అయితే ఇప్పుడు గ్రీన్‌లాండ్ కబ్జా కోసం చేస్తున్న ప్రయత్నాలతో తాజా పరిణామాలు ట్రంప్‌కి షాకిచ్చాయనే చెప్పాలి. ఆర్కిటిక్ ద్వీపమైన గ్రీన్‌లాండ్‌లో మోహరింపు కోసం దళాలను పంపిన యూరోపియన్ దేశాలపై ట్రంప్ అదనంగా 10% సుంకాన్ని ప్రకటించారు. జూన్ 1 నుండి ఇది 25 శాతానికి పెరుగుతుందని, గ్రీన్‌లాండ్ పూర్తి కొనుగోలు కోసం ఒక ఒప్పందం కుదిరే వరకు అమలులో ఉంటుందని తెలిపారు. గ్రీన్‌లాండ్ పేరు వెనుక కారణం చారిత్రక మార్కెటింగ్ వ్యూహంగానే భావించాలి. దీనిపేరుకు విరుద్ధంగా ఇది నాలుగింట మూడు వంతులు మంచుతో కప్పబడి ఉంది, అయినప్పటికీ పురాతన కాలంలో పచ్చగా ఉండేదని, ప్రస్తుతం ఖనిజ వనరులు, వ్యూహాత్మక ప్రాముఖ్యత, పునరుత్పాదక ఇంధన వనరులు వంటి కారణాల వల్ల దీనికి ప్రాముఖ్యత పెరిగింది. గ్రీన్‌లాండ్ ప్రాంతం ఆర్కిటిక్ ప్రాంతంలో ఉన్నందున, ఇది అమెరికాకు రక్షణ వ్యూహాల్లో ముఖ్యమైనది. ఇక్కడ విలువైన ఖనిజాలు అంటే గ్రాఫైట్, లిథియం, టైటానియం వంటివి, రత్నాలు విరివిగా లభిస్తాయి. ప్రపంచంలోనే అత్యధిక శాతం పునరుత్పాదక ఇంధనాన్ని ముఖ్యంగా జలవిద్యుత్‌కి ఇది ఎంతో ఉపయోగకరమయింది. ప్రపంచంలోనే అతిపెద్ద ద్వీపం, డెన్మార్క్ రాజ్యానికి స్వయం 1979లో డెన్మార్క్ దీనికి స్వాతంత్ర్యాన్ని ప్రసాదించింది. ప్రపంచంలోని అతి పెద్ద దీవి ఇది. అంటార్కిటికా తరువాత అత్యధికంగా ఐస్‌పొరతో నిండిన భూభాగం ఇదే. ట్రంప్ గ్రీన్‌లాండ్ స్వాధీన హెచ్చరికల నేపథ్యంలో తాము డెన్మార్క్ యూనియన్‌లోనే కొనసాగుతామని గ్రీన్‌లాండ్ ప్రధాని జెన్స్ ఫ్రెడెరిక్ నీల్సన్ విస్పష్ట ప్రకటన చేశాడు. అమెరికా, డెన్మార్క్‌లలో ఏ దేశంతో కొనసాగుతారని తమకు ఎంపిక అవకాశం ఇస్తే తాము యూరోపియన్ యూనియన్‌లో భాగంగానే ఉంటామన్నారు. అంతర్జాతీయ సంబంధాలను ఎప్పుడూ కూడా ఒక వ్యాపార ఒప్పందంగా భావించడం ట్రంప్ వైఖరిని స్పష్టం చేసింది. ఎవరైతే తన నిర్ణయాలకు మద్దతు ఇస్తారో వారికి సుంకాల నుంచి రాయితీలు ఇవ్వడం, వ్యతిరేకించే వారిపై పెనాల్టీలు వేయడం అనే ఎక్స్ఛేంజ్ లాజిక్‌ను ఆయన అనుసరిస్తున్నాడు. జాతీయ భద్రత అనే కార్డును ట్రంప్ ఇక్కడ బలంగా వాడుతున్నాడు. ఆర్కిటిక్ మహాసముద్రంలో రష్యా, చైనా ఉనికి పెరుగుతున్న సమయంలో గ్రీన్‌లాండ్ అమెరికాకు ఒక రక్షణ కవచంలా పనిచేస్తుందని అంతర్జాతీయ నిపుణులు చెబుతున్నారు. ట్రంప్ వ్యాఖ్యలపై నూక్‌లో చరిత్రలోనే అతిపెద్ద నిరసనలు చెలరేగాయి. 'గ్రీన్‌లాండ్ అమ్మకానికి లేదు' అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ సంస్కృతిని, స్వయం ప్రతిపత్తిని కాపాడుకుంటామని గ్రీన్‌లాండ్ వాసులు స్పష్టం చేశారు. గ్రీన్‌లాండ్‌కు మద్దతుగా ఆ దేశంలో యూరోపియన్ కంట్రీస్ తమ సైనిక సిబ్బందిని మోహరించాయి. జర్మనీ 13 మంది సిబ్బందితో కూడిన నిఘా బృందాన్ని పంపింది. నార్వే ఇద్దరు సైనిక సిబ్బందిని, నెదర్లాండ్స్ ఒక నావికాదళ అధికారిని గ్రీన్‌లాండ్‌కు పంపాయి. అదే విధంగా యుకె కూడా ఒక సైనిక బృందాన్ని గ్రీన్‌లాండ్‌కు తరలించింది. ఫ్రాన్స్ 15మంది, స్వీడన్ ముగ్గురు, ఫిన్లాండ్ ఇద్దరు సైనికులను పంపాయి. యూరోపియన్ యూనియన్ దేశాలు అమెరికాకు వ్యతిరేకంగా గ్రీన్‌లాండ్‌లో సైన్యాన్ని మోహరించడం ప్రపంచ దేశాల్లో కొత్త చర్చకు దారితీసింది.

# సామాన్యుల కోసం ఎస్బీఐలో బెస్ట్ పొదుపు స్కీమ్

రోజు వారీ కూలీలు, నిర్మాణ రంగంలోని కార్మికులు రోజంతా కష్టపడి వచ్చిన కొద్ది డబ్బుతో తమ కుటుంబాన్ని పోషించుకుంటారు. వారు పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టడం అసాధ్యమనే చెప్పాలి.దీంతో కూలీ డబ్బుల్లోంచి కొంత తీసి ఇంట్లో దాచుకుంటుంటారు. అయితే ఇంట్లో దాయడం వల్ల దొంగతనం జరగడం, ఎలుకల బెడత వంటివి ఉంటాయి. అలాంటి సామాన్య ప్రజలు చిన్న మొత్తాల్లో పొదుపు చేసుకునేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) అద్భుతమైన పొదుపు పథకం అందిస్తోంది. పొదుపు ఖాతాను మించిన వడ్డీ రేటు ఆఫర్ చేస్తోంది. అదే ఎస్‌బీఐ రికరింగ్ డిపాజిట్ స్కీమ్. నిర్ణీత కాలానికి చిన్న మొత్తాల్లో పొదుపు చేసుకునేందుకు ఈ రికరింగ్ డిపాజిట్ స్కీమ్ అవకాశం కల్పిస్తుంది. తమ ఆర్థిక లక్ష్యాన్ని చేరుకునేందుకు చేయూతనిస్తుంది. ఈస్కీమ్ కనీస మెచ్యూరిటీ కాలం 12 నెలలు. గరిష్ఠంగా 120 నెలలు (5 సంవత్సరాలు) పొదుపు చేసేందుకు అవకాశం ఉంటుంది. దేశంలోని అన్ని ఎస్‌బీఐ బ్యాంకు బ్రాంచీల్లో ఈ రికరింగ్ డిపాజిట్ స్కీమ్ అందుబాటులో ఉంటుంది.నెలవారీ కనీస డిపాజిట్ రూ.100 మాత్రమే. ఆ తర్వాత ఎంత మొత్తమైనా పొదుపు చేసుకోవచ్చు. అయితే, ప్రతి నెలా టైమ్‌కి డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. గడువులోగా డబ్బులు కట్టకపోతే పెనాల్టీ ఉంటుంది. వరుసగా ఆరు నెలలు డిపాజిట్ చేయకపోతే అకౌంట్ మూసేస్తారు. ఖాతాదారుకు అందులోని డబ్బులను తిరిగి ఇచ్చేస్తారు.





ఎస్‌బీఐ రికరింగ్ డిపాజిట్ స్కీమ్‌లో నెలకు రూ.100 లేదా రూ.500 చొప్పున పొదుపు చేయాలని మీరు అనుకుంటే ఆర్‌డీ ఖాతా తెరవాల్సి ఉంటుంది.మీరు 5 సంవత్సరాల మెచ్యూరిటీ వ్యవధి ఎంచుకుంటే అప్పుడు వడ్డీ రేటు 6.50 శాతం ఉంటుంది. 60 ఏళ్ల వయసు దాటిన సీనియర్ సిటిజన్లు అయితే వడ్డీ రేటు 7 శాతంగా ఉంటుంది. 5 సంవత్సరాల తర్వాత ఎంత వస్తుందో ఆన్‌లైన్ కాలిక్యులేటర్ ద్వారా ముందే లెక్కగట్టవచ్చు. నెలకు రూ.100 చొప్పున పొదుపు చేసిన వారికి 5 ఏళ్ల తర్వాత మీ డిపాజిట్ మొత్తం రూ.6 వేలు అవుతుంది. దానిపై వడ్డీ రూ.1,106 వస్తుంది. అంటే అసలు వడ్డీ కలిపి మొత్తం రూ.7,106 వస్తాయి. ఇక నెలకు రూ.500 చొప్పున పొదుపు చేశారు అనుకుందాం. 5 సంవత్సరాల తర్వాత మీ డిపాజిట్ మొత్తం రూ.30 వేలు అవుతుంది. వడ్డీ రూ.5,528 వస్తుంది. మొత్తంగా అసలు, వడ్డీ కలిపి రూ. 35,528 వస్తాయి. అదే నెలకు రూ.1000 జమ చేస్తే చేతికి అసలు, వడ్డీ కలిపి రూ.71,057 వరకు లభిస్తాయి. సీనియర్ సిటిజన్లు అయితే 7 శాతం వడ్డీ లభిస్తుంది.

# సాగర్ సిమెంట్స్ ఆదాయం రూ.591 కోట్లు





ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో సాగర్ సిమెంట్స్ రూ.591 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. దీనిపై రూ.64.10 కోట్ల నికర నష్టాన్ని నమోదు చేసింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఆదాయం రూ.564 కోట్లు, నికర నష్టం రూ.54.45 కోట్లుగా ఉన్నాయి. మొత్తం 9 నెలల కాలానికిగాను ఆదాయం రూ.1,863 కోట్లు, నికర నష్టం రూ.100.78 కోట్లుగా ఉన్నాయి. దాచేపల్లిలోని ఆంధ్రా సిమెంట్స్ ప్లాంటులో ఆగస్టు 2026 నాటికి సిమెంటు సామర్థ్యాన్ని ఇప్పుడున్న

2.25 మి.టన్నుల నుంచి 3 మి.టన్నులకు పెంచాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకొంది. రుతుపవనాలు దీర్ఘకాలం కొనసాగడం, పండగల నేపథ్యంలో గిరాకీ తక్కువగానే ఉన్నప్పటికీ, త్రైమాసికం చివరి నాటికి క్రమంగా మెరుగుపడిందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి వివరించారు. సామర్థ్యం పెంపు, ఖర్చుల నియంత్రణపై దృష్టి సారించినట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, కర్బన ఉద్గారాల తగ్గింపులో భాగంగా హైదారాబాద్‌కు చెందిన సో అండ్ రీప్ చారాతో సాగర్ సిమెంట్స్ తాజాగా ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా తెలంగాణలోని మట్టంపల్లి సాగర్ సిమెంట్స్ ప్లాంటులో బయోచార్, గ్యాసిఫికేషన్ యూనిట్లను ఏర్పాటు చేయనున్నారు. స్థానిక గ్రామాల నుంచి సేకరించిన పత్తి పంట వ్యర్థాలను ఉపయోగించి సిన్‌గ్యాస్ ఉత్పత్తి చేస్తారు. దీనిని సిమెంట్ తయారీలో ఇంధనంగా వినియోగిస్తారు. ఈ ప్రక్రియలో వచ్చే బయోచార్‌ను రైతులకు ఎరువుగా అందిస్తారు.

# ట్రంప్ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా అమెరికాలో ఆందోళనలు

గత ఏడాది కాలంగా ట్రంప్ అనుసరిస్తున్న విధానాల వల్ల వలసదారులపైనా, తక్కువ సంపాదించే బృందాలపైన, ఇతర రంగాలపైన తీవ్ర ప్రభావం పడుతుంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అజెండాను తిరస్కరిస్తూ.. మంగళవారం దేశవ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి. దాదాపు 900కి పైగా శాంతియుతంగా జరిగిన ఆందోళనల్లో వేలాదిమంది పాల్గొన్నారు. ఈ ఆందోళనల సందర్భంగా నిరసనకారులు "ఫ్రీ అమెరికా వాకౌట్' అని పిలుపునిచ్చారు. జాతీయ కార్యాచరణ దినోత్సవంలో భాగంగా జరిగిన ఈ ఆందోళనలు మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమయ్యాయి. చేసే పనిని వదిలిపెట్టి, పాఠశాలలను, వ్యాపారాలను విడిచిపెట్టి, దేశాన్ని విచ్ఛిన్నం చేసిన అధ్యక్షుడి నిరంకుశత్వాన్ని, బలప్రయోగ పద్ధతులకు సవాల్ చేస్తూ వీధులొకొచ్చి నిరసనల్లో పాల్గొనాలని పౌరులు పిలుపునిచ్చారు. ట్రంప్ అనుసరిస్తున్న విధానాల వల్ల వందలాది సమాజాల్లో భయాన్ని పుట్టించాయి. ప్రపంచస్థాయిలో దౌత్యపరంగా కూడా



ఆ దేశాన్ని ఒంటరిని చేశాయని నిరసనకారులు ఆందోళన వ్యక్తం చేశారు. కాగా, నిరంకుశ పద్ధతులకు సహకరించడం ఆపినప్పుడే అమెరికాకు స్వేచ్ఛ లభిస్తుందని.. అందుకే 'ఫ్రీ అమెరికా వాకౌట్' అనే పిలుపునిచ్చినట్లు పౌరులు వెల్లడించారు. ట్రంప్ ఏడాది పదవీ కాలంలో సమాజంలో దాడులు పెరగడం, భద్రత పేరుతో నగరాలు ఆర్మీ చేతుల్లోకి వెళ్లడం.. వలసదారులపై దాడులు విపరీతంగా పెరగడం, కుటంబంలోనే విభజనలు ఏర్పడడం, నిఘా పేరుతో భయభ్రాంతులకు గురిచేయడం వంటి చర్యలకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టినట్లు పలు సంస్థల నిర్వాహకులు వెల్లడించారు. ఈ భయాందోళనల మధ్యే ట్రంప్ పదవీ కాలం సంవత్సరం గడిచిపోయింది. ఈ నిరసనల వల్లనైనా రెండో సంవత్సరంలో బలమైన ఉద్యమాలకు ప్రేరణనిస్తాయని తాము నమ్ముతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రస్తుతం ట్రంప్ విధానాలను 58 శాతం మంది వ్యతిరేకిస్తున్నారు. జీవన వ్యయాన్ని మెరుగుపరుస్తామని, దేశీయ ఆర్థిక వ్యవస్థను స్థిరీకరిస్తామని అధ్యక్ష ఎన్నికల సమయంలో ట్రంప్ చెప్పిన వాగ్దానాలను అమలు చేయలేదు. పైగా అమెరికాలో ప్రస్తుతం 2020 తర్వాత అత్యధిక స్థాయిలో నిరుద్యోగం 4.6 శాతానికి చేరుకుంది. ద్రవ్యోల్బణం 3 శాతానికి చేరుకుంది. ట్రంప్ అనుసరిస్తున్న వలస విధానాల్ని పదిమందిలో ఆరుగురు పౌరులు వ్యతిరేకిస్తున్నారు. ఈ నేపథ్యంలో పలు సంఘాలు, సంస్థలు, పలువురు ప్రముఖులు స్థానిక సమ్మెలకు పిలుపునిచ్చారు.

# స్కూల్ పిల్లలకు లంచ్ లో ఈ పదార్థాలు పెట్టొద్దట..

### ఇన్ స్టంట్ నూడుల్స్ తో అనారోగ్య సమస్యలు
### స్వీట్లు, ఫ్రై చేసిన పదార్థాలను దూరం పెట్టాల్సిందే
### తాజా పండ్లు, కూరగాయలకు లంచ్ బాక్సులో చోటివ్వాలి
### పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని సిద్ధం చేయాలంటున్న నిపుణులు



వేసవి సెలవులు ముగిశాయి.. స్కూళ్లు తెరుచుకుని పదిహేను రోజులు కావొస్తున్నా ఇప్పుడిప్పుడే క్లాస్ రూంలు నిండుగా కనిపిస్తున్నాయి. భుజాన బ్యాగు, చేతిలో లంచ్ బాస్కెట్లతో పిల్లలు స్కూళ్లకు వెళుతున్నారు. మరి ఆ లంచ్ బాక్సుల్లో ఏం పెడుతున్నారు.. పిల్లలకు ఇష్టమనో లేక వంటింట్లో హడావుడి వల్లో ఫాస్ట్ ఫుడ్ పెడితే మాత్రం పిల్లలను చేజేతులా అనారోగ్యాల పాలు చేస్తున్నట్లేనని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నూడుల్స్, స్వీట్లు, ఫ్రై చేసిన పదార్థాలు, రాత్రిపూట మిగిలిన ఆహారం వేడి చేసి పెట్టడం లాంటివి మీ పిల్లల ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని అంటున్నారు.

ఇన్ స్టంట్ నూడుల్స్ ను ఇష్టపడని పిల్లలు ఉండరనడంలో అతిశయోక్తి లేదు.. అయితే, మార్కెట్లో అందుబాటులో ఉన్న ఇన్ స్టంట్ నూడిల్స్ లో చాలావరకు కాలరీస్, ఫైబర్, సోడియం సహా పలు రకాల మైక్రోన్యూట్రియెంట్లు తక్కువ మోతాదులో ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. పైగా తరచూ నూడుల్స్ తినడం వల్ల గుండె, కిడ్నీలకు సంబంధించిన అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉందంటున్నారు. ఇక నూనెలో బాగా ఫ్రై చేసిన ఆహార పదార్థాలు.. ఫ్రెంచ్ ఫ్రైస్, పొటాటో చిప్స్, ఫ్రైడ్ చికెన్ నగ్గెట్స్ వంటివి పొట్టలోని పేగుల పనితీరుపై చెడు ప్రభావం చూపుతాయట. వీటితో పిల్లలు లావయ్యే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని, వారికి అవసరమైన న్యూట్రిషన్ ఫుడ్ తో లంచ్ బాక్స్ సిద్ధం చేయాలని సూచిస్తున్నారు. పిల్లలు కోరుకునే రుచితో పాటు ఆరోగ్యకరమైన ఆహారం సమపాళ్లలో ఉండేలా చూసుకోవాలని అంటున్నారు. తాజా కూరగాయలు, పండ్లు, ప్రొటీన్లతో నిండిన శాండ్ విచ్, పాన్ కేకులు, ఇడ్లీలకు లంచ్ బాక్సుల్లో చోటివ్వాలని సలహా ఇస్తున్నారు.

# మీ పిల్లలు ఊరికే కోపగించుకుంటున్నారా.. అయితే బీపీ కావచ్చు.. చెక్ చేయండి

ప్రపంచంలో అధిక రక్తపోటు సమస్య రోజురోజుకూ పెరిగిపోతోంది. ఇది ఇప్పుడు చిన్నారులకూ వ్యాప్తిస్తుండడం మరింత ఆందోళన కలిగిస్తోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 3% నుంచి 6% మంది పిల్లలు కౌమారదశలో అధిక రక్తపోటు వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు. మారుతున్న జీవనశైలి దీనికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. అంతే కాకుండా స్థూలకాయం కారణంగా పిల్లలు, యుక్తవయస్కుల్లో చాలా సందర్భాలలో అధిక రక్తపోటు సమస్య కనిపిస్తోంది. 12 నుంచి 16 ఏళ్లలోపు పిల్లల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. అసాధారణ హృదయ స్పందన, తలనొప్పి, శ్వాస తీసుకోవడంలో సమస్యలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఒత్తిడితో కూడిన వాతావరణం, ఆహారంలో సమతుల్యత లోపించడం కూడా కారణమని, కాబట్టి క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని గడపాలని అంటున్నారు.

**కారణాలు**

జీవనశైలిలో మార్పులు

ఊబకాయం, అధిక శరీర ద్రవ్యరాశి సూచిక లేదా %దీవీ×

ఒత్తిడితో కూడిన వాతావరణం, ఆహారంలో సమతుల్యత లేకపోవడం

పిజ్జా, బర్గర్లు, కూల్ డ్రింక్స్ (శీతల పానీయాలు) అధిక రక్తపోటును కలిగిస్తాయి

మొబైల్ వినియోగం టీనేజర్ల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది



కొందరిలో ఒత్తిడి వల్ల తాత్కాలికంగా వస్తుంది

కొన్ని అధిక రక్తపోటు అనేది బ్రెయిన్ స్ట్రోక్‌కి కూడా దారి తీస్తుందని వైద్యులు చెబుతున్నారు.

అధిక రక్తపోటును నివారించే మార్గాలు

ఆరోగ్యకరమైన జీవనశైలిని నిర్వహించడం

మెదడుకు అవసరమైన విశ్రాంతి ఇవ్వడం

అప్రమత్తంగా ఉండటం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం

పిల్లలు యుక్తవయసులో తల్లిదండ్రుల పర్యవేక్షణలో ఉండడం

అసాధారణ హృదయ స్పందన రేటు, తలనొప్పి, శ్వాస సమస్యల కోసం వైద్యుడిని సంప్రదించాలి.

సమయానికి తినడం

ఆహారంలో కూరగాయలు చేర్చుకోవడం

ఎక్కువ ఉప్పును నివారించడం

# ఈ ఐదు శరీర భాగాల్లో వాపు కనిపిస్తే దేనికి సంకేతమో తెలుసా...!

### అప్పుడప్పుడు శరీర భాగాల్లో వాపు
### తొడలు, పిక్కలు, మడమలు, చేతివేళ్లు, పొట్ట భాగాల్లో వాపు కనిపిస్తే డేంజర్
### లివర్ సిర్రోసిస్ కు సంకేతాలంటున్న వైద్య నిపుణులు
### ఏమాత్రం అజాగ్రత్తగా ఉండరాదని వెల్లడి

మానవ దేహం అనేక సంక్లిష్ట వ్యవస్థల సమాహారం. ఈ వ్యవస్థలో ఎక్కడ అనారోగ్యం తలెత్తినా, అది ఇతర భాగాలపై ప్రభావం చూపుతుంది. మన శరీర భాగాల్లో అప్పుడప్పుడు వాపు కనిపించడం తెలిసిందే. అయితే, ప్రత్యేకించి మన దేహంలోని 5 భాగాల్లో వాపు కనిపిస్తే జాగ్రత్తగా ఉండాల్సిందేనని వైద్య ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. తొడలు, పిక్కలు, మడమలు, చేతి వేళ్లు, పొట్ట భాగాల్లో వాపు కనిపిస్తే దాన్ని తేలిగ్గా తీసుకోరాదు. ఆ వాపులు కాలేయం తీవ్ర అనారోగ్యం బారిన పడిందనడానికి సంకేతాలుగా భావించాల్సి ఉంటుంది. ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడేవారిలో ఈ వాపులు కనిపిస్తాయి. శరీరంలో అత్యంత కీలక అవయవం కాలేయం. ఇది మానవ దేహంలో 500కి పైగా జీవ క్రియలకు తోడ్పాటు అందిస్తుందంటే నమ్మలేం... కానీ ఇది నిజం. తిన్న ఆహారాన్ని జీర్ణం చేయడం, వ్యాధులతో పోరాటం, రక్తం నుంచి విషపూరిత మలినాలను తొలగించడం వంటి అత్యంత కీలక చర్యలను కాలేయం నిర్వర్తిస్తుంది. అలాంటి కాలేయానికి ఏదైనా హాని జరిగితే దాని ఫలితాలు తీవ్రంగా ఉంటాయి. సరైన ఆహారపు అలవాట్లు లేనివారిలో, చెడు తిండ్లు తినేవారిలో, శరీరానికి తగినంత వ్యాయామం లేనప్పుడు, అధిక బరువుతో బాధపడేవారిలో కాలేయం చుట్టూ కొవ్వు పేరుకుపోతుంది. ఈ పరిస్థితిని ఫ్యాటీ లివర్ గా పరిగణిస్తారు. ఫ్యాటీ లివర్ కారణంగా... కాలేయం పనితీరు మందగించి శరీర జీవక్రియలు అస్తవ్యస్తం అవుతాయి. సిర్రోసిస్ అనేది ఫ్యాటీ లివర్ లో చివరి దశ. ఇది ప్రాణాంతకమైనది. కాలేయం సిరోసిస్ దశకు చేరుకున్నప్పుడు శరీరంలో ఐదు భాగాల్లో వాపు కనిపిస్తుంది. కాలేయం సరిగా పనిచేయనప్పుడు, పరిమాణంలో మరింత పెరిగినప్పుడు నరాలపై ఒత్తిడి పడుతుంది. కాలేయంలో రక్త సరఫరాకు అవాంతరాలు ఏర్పడతాయి. దాంతో కిడ్నీలకు రక్త సరఫరా తగ్గడం, కిడ్నీలు రక్తంలో పేరుకుపోయిన అధికమోతాదులో ఉన్న లవణాలను తొలగించలేకపోవడం జరుగుతుంది. ఈ కారణంగానే తొడలు, పిక్కలు, మడమలు, పొట్ట, చేతి వేళ్లలో వాపు ఏర్పడుతుంది. చాలామంది పొట్ట ఉబ్బినప్పుడు గ్యాస్ సమస్య అనుకుంటారు. సుదీర్ఘకాలం పాటు పొట్ట ఉబ్బుగా ఉంటే లివర్ సిరోసిస్ కోణంలోనూ దీన్ని పరిశీలించాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. లివర్ సిర్రోసిస్ కు సరైన సమయంలో చికిత్స తీసుకోకపోతే అది క్యాన్సర్ గానూ, లివర్ ఫెయిల్యూర్ గానూ పరిణమించి ప్రాణాలు పోయేందుకు దారితీస్తుంది. అందుకే, ఈ ఐదు శరీర అవయవాల్లో వాపు కనిపిస్తే వెంటనే వైద్యుడ్ని సంప్రదించి, తగిన పరీక్షలు చేయించుకోవాలి.

# ఉద్యోగ ఉన్నతిలో విశ్వసనీయ మార్గం



కార్పొరేట్ సంస్థలలో పనిని సమర్థంగా పూర్తి చేయగలిగితే విజయం సాధించవచ్చని యువ ఉద్యోగులు భావిస్తారు. అప్పగించిన బాధ్యతలు, లక్ష్యాలను అధికారులు తరచూ గుర్తు చేయాల్సిన అవసరం లేకుండా పూర్తి చేయగలగాలి. ఈ విషయంలో మీపై నమ్మకం ఏర్పడితే కొలువులో ఉన్నత స్థాయికి ఎదగొచ్చు. ఇది కంటికి సాధారణంగా కనిపించని, బహిరంగంగా వ్యక్తీకరించని పరిశీలన. ఇదే డిపెండబిలిటీ. ఈ లక్షణం గురించి పరిశీలించడానికి మార్కుల జాబితా, ధ్రువపత్రాలు సరిపోవు. ఇంటర్వ్యూల్లోనూ కనిపెట్టడం సాధ్యం కాదు. కార్పొరేట్ సంస్థలు నిర్వహించే ఎన్నో వడపోతలను దాటుకుని ఉద్యోగిగా అడుగుపెట్టినవారి సమర్థతపై సందేహాలుండవు. కానీ ఆ ఉద్యోగంలో ఎదగాలంటే సంస్థలో నమ్మదగిన వారిగా నిరూపించుకోవాలి. స్మార్ట్‌గా మాట్లాడేవారికన్నా నమ్మకంగా పనిచేసే ఉద్యోగులే విజయం సాధించి ఉన్నత స్థాయికి ఎదగగలరు.

**నమ్మకం**

టైర్ వన్ బిజినెస్ స్కూల్‌లో చదివి, ప్రపంచ స్థాయి వ్యాపార సంస్థలో ఉద్యోగం పొందినా, నమ్మకం కోల్పోతే మనుగడ సాగించలేరు. ఉద్యోగుల నైపుణ్యాలు, విషయ పరిజ్ఞానానికి అదనంగా ప్రతి సంస్థా వారి నుంచి నమ్మకాన్ని ఆశిస్తాయన్న విషయం గుర్తుంచుకోవాలి. విద్యార్థి దశలో చేయాల్సిన అసైన్‌మెంట్లు ఆలస్యమైతే పెద్ద సమస్యలుండకపోవచ్చు. కానీ కార్పొరేట్ సంస్థలలో అప్పగించిన ప్రాజెక్టు గడువు దాటితే సంస్థ ప్రతిష్ఠ, విశ్వసనీయతలపై ప్రభావం చూపుతుంది. ఫలితంగా ఉద్యోగి ఎదుగుదల ప్రశ్నార్థకమవుతుంది.

మాటలు సరిపోవు

ఐటీ సంస్థలో మేనేజ్‌మెంట్ ట్రెయినీగా చేరింది స్నేహ. టీమ్ మీటింగ్‌లలో హడావిడి చేస్తూ.. సూచనలు, సలహాలిచ్చేది. టీమ్ మెంబర్స్‌తో పాటు సీనియర్స్ దృష్టినీ ఆకర్షించింది. దీంతో ముఖ్యమైన ప్రాజెక్టు బాధ్యతను ఆమెకు మేనేజర్ అప్పగించారు. అయితే ప్రాజెక్టు పురోగతి, తాజా సమాచారాన్ని ఆమె మేనేజర్‌కు చెప్పేది కాదు. గుర్తుచేసిన ప్రతి సందర్భంలోనూ మాటలతో మేనేజ్ చేసేది. ఈ పరిణామాలతో అనుమానం వచ్చిన మేనేజర్ ఆ ప్రాజెక్ట్‌ను సమీక్షించారు. అందులో ఎలాంటి పురోగతీ లేదని, ఆమె కేవలం మాటలతో కాలం గడిపే ఉద్యోగి అని తెలుసుకున్నారు. ఆమెను టీమ్ నుంచి తప్పించి, మరొక ఉద్యోగితో గడువులోగా ప్రాజెక్ట్ పూర్తి చేసి కస్టమర్‌కు అందించారు.

**నైపుణ్యంతో ఉద్యోగం సంపాదించినా, అందులో ఎదిగి విజయం సాధించాలంటే, నమ్మకాన్ని పెంచుకోవాలి.**

**ముందే పసిగట్టాలి**

కామేష్ ఐటీ సంస్థలో ట్రెయినీ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా చేరాడు. టీమ్ లీడర్ కేటాయించిన ప్రాజెక్టు పూర్తి చేయడానికి వారం రోజులు సమయం కావాలన్నాడు. అయితే ఇది పూర్తి కావడానికి పది రోజులు కూడా సరిపోవని రెండు రోజుల తర్వాత తెలుసుకున్నాడు. టీమ్ లీడర్‌ని కలిసి ఈ ప్రాజెక్టు అనుకున్న సమయానికి పూర్తి కాదని, అందులోని సమస్యను వివరించి సహాయం కోరాడు. ఈ వివరణతో అప్రమత్తమైన టీమ్ లీడర్ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. కామేష్ పని పూర్తి చేయలేకపోయినా, టీమ్ లీడర్ దృష్టిలో నమ్మదగిన ఉద్యోగిగా పేరు సంపాదించాడు. సమస్యను గుర్తించి, టీమ్ లీడర్‌కు ముందుగానే వివరించడంతో రాబోయే నష్టాన్ని నివారించి, సంస్థలో డిపెండబుల్ ఉద్యోగి అయ్యాడు కామేష్.

కార్పొరేట్ సంస్థలలో అడుగుపెట్టే యువ గ్రాడ్యుయేట్లకు ఉండవలసిన అత్యంత ముఖ్యమైన లక్షణం 'డిపెండబిలిటీ'. అంటే నమ్మదగిన ఉద్యోగిగా ఉండటం. యాజమాన్యాలు యువ ఉద్యోగుల నుంచి నమ్మకాన్నే ఎక్కువగా ఆశిస్తాయి.


**విశ్వసనీయత**

అప్పగించిన బాధ్యతను టీమ్ లీడర్ తరచూ గుర్తు చేయాల్సిన అవసరం రాకూడదు. నాణ్యతలో రాజీ పడకుండా, సమయానికి పూర్తి చేయడమే విశ్వసనీయత. క్లయింట్‌కు అందించాల్సిన ప్రాజెక్టు లేదా సేవలు ఆలస్యమైతే మార్కెట్‌లో సంస్థపై విశ్వసనీయత తగ్గిపోతుంది. అలాగే క్లయింట్ నుంచీ విమర్శలు ఎదుర్కోవలసి వస్తుంది.

ఎంబీఏలో గోల్డ్ మెడల్ సాధించి, ఐటీ సంస్థలో ట్రెయినీగా చేరాడు వెంకట్. అందరికంటే గొప్ప ప్రొఫైల్ ఉన్న వృత్తి నిపుణుడినని భావించేవాడు. సరైన ప్రణాళిక లేకుండా సెలవులు ఎక్కువగా తీసుకునేవాడు. పని వేళలు పాటించేవాడు కాదు. ఉద్యోగాన్ని క్యాజువల్‌గా తీసుకున్నాడు. ఈ పరిణామాలతో టీమ్ లీడర్‌కు అతడిపై నమ్మకం కలగలేదు. క్లయింట్ నుంచి వచ్చిన ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును సాకేత్‌కు కేటాయించారు. దీన్ని వెంకట్ జీర్ణించుకోలేకపోయాడు. టీమ్ లీడర్‌ని కలిసి సాకేత్ కంటే తెలివైన వాడినని, ఈ ప్రాజెక్టు తనకు ఎందుకు కేటాయించలేదని అడిగాడు. అతడి నైపుణ్యాలపై నమ్మకం ఉన్నా, డెలివరబుల్స్, టైమ్ లైన్స్ కమిట్‌మెంట్స్ పైన విశ్వాసం లేదన్నారు. మీరు 'డిపెండబుల్' కానందున, క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ, ఉద్యోగాన్ని బాధ్యతగా తీసుకున్న సాకేత్‌కు ఈ ప్రాజెక్టు అసైన్ చేశామన్నారు. టైమ్ లైన్స్‌లో పూర్తి చేయాలంటే అతడి లాంటి నమ్మకమైన ఉద్యోగులతోనే సాధ్యమవుతుందని టీమ్ లీడర్ వెంకట్‌కు క్లారిటీ ఇచ్చారు.

డిపెండబుల్ కానివాళ్లు కార్పొరేట్ సంస్థలలో మనుగడ సాగించలేరు. ఎన్ని విలువైన నైపుణ్యాలున్నా.. స్థిరత్వం, నమ్మకాన్ని నిలబెట్టే మనోవైఖరి ఉన్న ఉద్యోగులకే ఎదిగే అవకాశాలు ఉంటాయి.

# సాయిపల్లవి పై అమీర్ ఖాన్ ప్రత్యేక దృష్టి





డ్యాన్సర్ గా, కొరియోగ్రాఫర్ గా కెరీర్ ప్రారంభించిన సాయిపల్లవి ఇప్పుడు భారతదేశపు ఐకాన్ స్టార్ గా ఎదిగిన తీరు ఆసక్తిని కలిగిస్తోంది. అద్భుత నటిగా, పాన్ ఇండియన్ స్టార్ గా సాయిపల్లవి నిరూపిస్తోంది. టాలీవుడ్ కోలీవుడ్ మాలీవుడ్ సహా హిందీ చిత్రసీమలో ఇప్పుడు సాయిపల్లవి ప్రతిభ గురించిన చర్చ సాగుతోంది. బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ అమీర్ ఖాన్ అంతటి వాడే సాయిపల్లవిపై ప్రశంసలు కురిపించారంటే అర్థం చేసుకోవాలి.అంత పెద్ద స్థాయికి ఎదిగిన ప్రతిభావంతురాలు సాయిపల్లవిని చూసి దక్షిణాది గర్వించాల్సిన సమయం వచ్చింది. మొదటి సినిమా -ప్రేమమ్-తోనే నిరూపించిన సాయిపల్లవి నేడు మోస్ట్ వాంటెడ్ స్టార్లలో ఒకరిగా ఎదిగిన తీరు ఆసక్తిని కలిగిస్తుంది. భారతీయ సినీపరిశ్రమల్లోని అగ్ర హీరోల సరసన సాయిపల్లవి నటిస్తోంది. ముఖ్యంగా బాలీవుడ్ లో బ్యాక్ టు బ్యాక్ పాన్ ఇండియా చిత్రాల్లో నటించే అవకాశం అందుకుంటోంది. అక్కడ రణబీర్ కపూర్ లాంటి పెద్ద హీరో సరసన రామాయణం లాంటి క్రేజీ పాన్ ఇండియన్ సినిమాలో నటిస్తోంది. ఈ చిత్రానికి నితీష్ తివారీ దర్శకత్వం వహిస్తున్నారు. మరోవైపు అమీర్ ఖాన్ నిర్మాతగా, అతడి కుమారుడు జునైద్ ఖాన్ హీరోగా రూపొందుతున్న -ఏక్ దిన్- అనే ప్రేమకథా చిత్రంలోను సాయిపల్లవి నటిస్తోంది.ఇది ఒక స్వచ్ఛమైన రొమాంటిక్ ఫిల్మ్. చాలా క్లాసిక్ రొమాన్స్ జానర్. ప్రేక్షకుడిగా నాకు భావోద్వేగాలతో కూడిన ప్రేమకథలంటే పిచ్చి. ఇది అచ్చం అలాంటి మ్యాజికల్ లవ్ స్టోరీ.. అని తెలిపారు. ఈ కథను మొదటిసారి విన్నప్పుడే తాను దానికి ఫిదా అయ్యానని, అందుకే తన సొంత బ్యానర్‌లో నిర్మిస్తున్నానని తెలిపారు.ఈ సినిమాతో హిందీలో అరంగేట్రం చేస్తున్న సాయి పల్లవిని ఆమిర్ ఆకాశానికెత్తారు. మేం సాయి పల్లవిని ఎంపిక చేసుకున్నందుకు చాలా సంతోషంగా ఉన్నాము. తను అద్భుతమైన నటి.. ఈ సినిమాలో తన నటనతో ప్రాణం పోసింది! అని కొనియాడారు. తన కుమారుడు జునైద్ గురించి మాట్లాడుతూ.. జునైద్ కూడా చాలా బాగా నటించాడు. అతను నా కొడుకు కాబట్టి నేను ఎక్కువగా మాట్లాడకూడదు.. కానీ ఇద్దరూ కలిసి తెరపై మ్యాజిక్ చేశారు! అని చెప్పారు.-ఏక్ దిన్- చిత్రం 2016 నాటి పాపులర్ థాయ్ చిత్రం -వన్ డే-కి అధికారిక రీమేక్ అని సమాచారం. ఈ సినిమా 1 మే 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. టీజర్‌లో చూపించినట్లుగా జపాన్ వంటి మంచు ప్రాంతాల్లో ఈ సినిమా చిత్రీకరణ జరిగింది. జునైద్ - సాయి పల్లవిల మధ్య కెమిస్ట్రీ ప్రేక్షకులకు ఒక ఫీల్ గుడ్ అనుభూతిని ఇస్తుందని టీజర్ స్పష్టం చేస్తోంది.



రాయల్ బ్లూ మ్యాక్సీ డ్రెస్‌లో అషు రెడ్డి తాజా ఫోటో



నిధి అగర్వాల్ చిక్ ప్రీ-డ్రేప్డ్ లుక్

# అల్లు - అట్లీ.. మరో స్పెషల్ రోల్ ఎవరిది?

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మాస్ డైరెక్టర్ అట్లీ కలయికలో రాబోతున్న ూూ23 ప్రాజెక్ట్ సైన్స్ ఫిక్షన్ ప్లస్ మాస్ మూవీగా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఈ గ్లోబల్ ఫిలింకు సంబంధించి కాస్టింగ్ విషయంలో మేకర్స్ చాలా పెద్ద ప్లాన్ లో ఉన్నట్లు కనిపిస్తోంది. ఇప్పటికే ఈ సినిమాలో దీపికా పదుకొణె ఫిమేల్ లీడ్ గా ఫిక్స్ అయిపోయింది, దీనిపై మేకర్స్ కూడా క్లారిటీ ఇచ్చారు. ఒక భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ కు కావాల్సిన హైప్ దీపికా ఎంట్రీ తోనే మొదలైపోయింది.అట్లీ తన సినిమాల్లో ఎప్పుడూ భారీ తారాగణాన్ని దించుతుంటారు. ఈ క్రమంలోనే మృణాల్ ఠాకూర్ పేరు కూడా ఈ ప్రాజెక్ట్ కోసం గట్టిగా వినిపిస్తోంది. సుమారు 800 కోట్ల భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న ఈ సినిమాను నార్త్ మార్కెట్ లో కూడా ఒక రేంజ్ లో నిలబెట్టాలని అట్లీ ప్లాన్ చేస్తున్నారు. హిందీ ఆడియన్స్ కి బాగా తెలిసిన మొఖాలను తీసుకోవడం వల్ల సినిమా రీచ్ పెరుగుతుందని భావిస్తున్నారు. అందుకే ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ల సందడి ఎక్కువగా ఉండబోతోంది.ఇక అసలు విషయానికి వస్తే, బాలీవుడ్ సీనియర్ స్టార్ హీరోయిన్ కాజోల్ కూడా ఈ ప్రాజెక్ట్ లో ఒక ఇంపార్టెంట్ రోల్ చేయబోతున్నారనే బజ్ ఇప్పుడు ఇండస్ట్రీలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. గత కొంతకాలంగా కాజోల్ కేవలం వెయిటేజ్ ఉన్న పాత్రలనే ఎంచుకుంటున్నారు. మరి బన్నీ లాంటి మాస్ హీరో సినిమాలో ఆమె ఎలాంటి రోల్ లో కనిపిస్తారనేది ఇప్పుడు పెద్ద సస్పెన్స్. ఆమె పాత్ర కథను మలుపు తిప్పే విధంగా ఉంటుందని టాక్ వినిపిస్తోంది. వరుసగా బాలీవుడ్ స్టార్లను ఈ ప్రాజెక్ట్ లోకి తీసుకురావడం చూస్తుంటే అట్లీ పక్కాగా హిందీ బాక్సాఫీస్ పై కన్నేసినట్లు అర్థమవుతోంది. అల్లు అర్జున్ కు ఇప్పటికే నార్త్ లో ఉన్న క్రేజ్ కు ఈ స్టార్ కాస్టింగ్ తోడైతే రికార్డులు బ్లాస్ట్ అవ్వడం ఖాయం. అయితే కేవలం బాలీవుడ్ స్టార్లనే కాకుండా మన సౌత్ నేటివిటీని కూడా అట్లీ ఎలా బ్యాలెన్స్ చేస్తారనేది



చూడాలి.కాజల్ లాంటి ఎక్స్ పీరియన్స్ ఉన్న నటి ఈ టీమ్ లోకి రావడం సినిమాకు ఒక కొత్త ఎనర్జీ ఇస్తుందని చెప్పవచ్చు. కాజల్ ఎంట్రీ పై ఇంకా అధికారిక ప్రకటన రానప్పటికీ, ఈ వార్త మాత్రం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. టైగర్ ష్రాఫ్ వంటి యాక్షన్ స్టార్స్ కూడా ఈ ప్రాజెక్ట్ లో ఉన్నారనే వార్తలు ఇప్పటికే అంచనాలను పెంచేస్తున్నాయి. ఇంత మంది భారీ స్టార్ల మధ్య బన్నీ తనదైన స్టైల్ లో ఎలా కనిపిస్తారో అని ఫ్యాన్స్ ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు.ఒకవేళ కాజల్ రోల్ గనుక పవర్ ఫుల్ గా ఉంటే స్క్రీన్ మీద ఆమె పర్ఫార్మెన్స్ మరో లెవల్ లో ఉంటుంది. అల్లు అట్లీ సినిమా టాలీవుడ్ లెక్కలను మార్చేలా కనిపిస్తోంది. దీపికా, మృణాల్ ఇప్పుడు వినిపిస్తున్న కాజల్ పేర్లు చూస్తుంటే అట్లీ ఒక ఇంటర్నేషనల్ స్కేల్ మూవీని మనకు చూపించబోతున్నారని అర్థమవుతోంది. మరి ఈ క్రేజీ అప్‌డేట్స్ పై అసలు క్లారిటీ ఎప్పుడు వస్తుందో చూడాలి.

# నయనతారకు ఇలాంటి పాత్రలంటేనే మోజా?

రెండు దశాబ్దాలకు పైగా సుదీర్ఘ కెరీర్ నయనతారది. మొదట్లో జస్ట్ ఇంకో గ్లామర్ హీరోయిన్ లాగే కనిపించేది ఈ మలయాళ భామ. కానీ తర్వాతి రోజుల్లో నటిగా గొప్ప పేరు సంపాదించి, కథానాయికగా సూపర్ స్టార్ ఇమేజ్ సంపాదించి తన లెవెలే వేరు అని రుజువు చేసింది. ప్రస్తుతం ఒకవైపు లేడీ ఓరియెంటెడ్ సినిమాలతో మెప్పిస్తూనే.. ఇంకోవైపు టాప్ స్టార్ల సరసన నటిస్తూ విజయాలు అందుకుంటోంది.తాజాగా సంక్రాంతి కానుకగా విడుదలై బ్లాక్ బస్టర్ అయిన చిరంజీవి సినిమా మన శంకర వరప్రసాద్ గారులో ఆమే కథానాయిక అన్న సంగతి తెలిసిందే. ఇందులో చిరుకు దీటైన పాత్ర, నటనతో మెప్పించింది నయన్. అయితే ఇందులో ఆమె చేసింది కొత్త క్యారెక్టర్ అయితే కాదు. ఆ టైపు పాత్రలు తనకు బాగా అలవాటే.పెళ్ళయ్యాక భర్త తీరు నచ్చక, తనతో విభేదాలు తలెత్తి విడిపోవడం, పిల్లల్ని కూడా భర్తతో కలవనివ్వకుండా చూడడం, తన కాళ్ల మీద తను నిలబడడం.. చివరికి మళ్ళీ భర్తను అర్థం చేసుకుని తనతో కలిసిపోవడం.. ఇదీ మన శంకర వరప్రసాద్ గారులో నయన్ పాత్ర తీరు. అచ్చం ఇలాంటి పాత్రనే అజిత్ మూవీ విశ్వాసంలో చేసింది నయన్. అంతకు ముందు వెంకటేష్ చిత్రం తులసిలోనూ తన పాత్ర ఇలాగే ఉంటుంది.ఇప్పుడు మళ్ళీ చిరు మూవీలో అలాంటి క్యారెక్టర్ చేసిన నేపథ్యంలో ఒక ఫన్నీ మీమ్ సోషల్ మీడియాలో తిరుగుతోంది. భర్త నుంచి విడిపోయి పిల్లల్ని తనతో కలవకుండా చేసే క్యారెక్టర్ అని ఏ దర్శకుడైనా తన పాత్ర గురించి చెబితే.. ఈ సినిమా మనం చేస్తున్నాం అని నయన్ ఓకే చెప్పేస్తుంది అన్నట్లుగా ఈ మీమ్ క్రియేట్ చేశారు. భలే ఫన్నీగా ఉన్న ఈ మీమ్ నవ్వుకు పోయిస్తోంది. మన శంకర వరప్రసాద్ గారు మూవీతో బాగా కనెక్ట్ అయిన నయన్.. ఎన్నడూ లేని విధంగా ఈ చిత్రం కోసం ప్రమోషనల్ వీడియోలు చేసి అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది.

